# వాస్తవ గమ్యం
తెలుగు దినపత్రిక

TGTEL/26/A4369



**విలేకరులు కావలెను**

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాల్లో వాస్తవ గమ్యం దినపత్రికకు విలేకర్లు కావలెయును. ఆసక్తి కలిగిన వారు క్రింది ఈ నెంబరుని సంప్రదించండి : 9676160442, 9494034563



ప్రచురణ : మంచిర్యాల జిల్లా తెలంగాణ | ఆదివారం- 30- ఆగస్టు - 2026 | సంపుటి:01 | సంచిక :71 | ఎడిటర్ : కొమ్ము రాజేష్ | పేజీలు : 08, | వెల. 2రూ/


## హిమాలయాల్లో 'మంచు' ముప్పు భారత్‌లో 195 హైరిస్క్ సరస్సులు



- హిమాలయాల్లో 7,500 హిమానీనద సరస్సులు
- భారత్‌లో 195 సరస్సులు అత్యంత ప్రమాదకరంగా గుర్తింపు
- సిక్కింలోనే 25 హైరిస్క్ సరస్సులు- గంగా పరివాహక ప్రాంతంలో 4,700 సరస్సులు

ఢిల్లీ : నేపాల్ లో ఇటీవల సంభవించిన హిమానీనద విపత్తు భారత్ కు మరోసారి హెచ్చరికలు జారీ చేసింది.

## నేపాల్ టూ ఉత్తరాఖండ్- హిమాలయ దేశాలు, రాష్ట్రాల్లో 'ఆగస్టు' భయాలు

- హిమాలయ పర్వత ప్రాంత ప్రజల్లో ఆగస్టు ఫీవర్
- ఆ నెలలో ఉత్తరాఖండ్, నేపాల్‌ను కుదిపేస్తున్న విపత్తులు
- ప్రాణాలు విడుస్తున్న వేలాది మంది ప్రజలు

28 ఏళ్లుగా కుదిపేస్తున్న విపత్తులు!



ఢిల్లీ : నేపాల్‌లో జలప్రళయం వల్ల వందలాది మంది ప్రాణాలు విడవడంతో హిమాలయ పర్వత ప్రాంత దేశాలు, రాష్ట్ర వాసుల్లో ఒకింత ఆందోళన నెలకొంది. ఆగస్టులో హిమాలయ శిఖరంపై కురిసే వర్షపు చినుకుల్లో ప్రమాదకరమైన కోణం దాగి ఉంది. రుతుపవనాల ఉధృతి సమయంలో హిమానీనదాలు కరిగినప్పుడు ప్రకృతి పూర్తిగా భిన్నమైన సందేశాన్ని ప్రజలకు పంపుతోంది. పర్వత పైభాగంలో ఉన్న మంచు, హిమానీనదాలపై పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పర్వతం కింద బలహీనపడుతున్న రాతి నిర్మాణాలు, నదులు కలిసి వరదలు, కొండ చరియలు విరిగిపడటం, మిగతా..2లో

## ఖర్గే సభా వేదికను శుద్ధి చేయడం నేరమే

- ఖర్గే సభా వేదికను శుద్ధి చేయడంపై రాహుల్ ఆగ్రహం
- బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు పెట్టాలని డిమాండ్
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ వైఖరి అంటరానితనానికి మరో రూపమని విమర్శ



ఢిల్లీ : కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నిర్వహించిన వేదికను శుద్ధీకరణ చేసిన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఉత్తరాఖండ్ లోని హల్ద్వానీలో జరిగిన ఆ ఘటన నేరమని అన్నారు. ఆ వ్యవహారంపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో పలు వ్యాఖ్యలు చేశారు హల్ద్వానీ రామ్ లీలా మైదానంలో ఆగస్టు 8వ తేదీన ఖర్గే కాంగ్రెస్ సభలో ప్రసంగించారు. ఆయన ప్రసంగం అనంతరం ఆగస్టు 10వ తేదీన కొందరు అక్కడ శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించినట్లు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఆ ఘటనను ప్రస్తావించిన రాహుల్, శుద్ధీకరణ పేరుతో దళితులను అంటరానివారిగా చూపుతున్నారని విమర్శించారు. శుద్ధీకరణ అనేది అంటరానితనానికి మరో పేరు అంటూ అభిప్రాయపడ్డారు. 'దళితులు తాకకూడని వారు, అపవిత్రులు అన్న భావనను ఇది వ్యక్తం చేస్తోంది. మిగతా..2లో

## సీజనల్ వ్యాధులను తేలికగా తీసుకోవద్దు మంత్రి దామోదర రాజనర్సింహ



- సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.
- డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా కేసులు తగ్గుముఖం పట్టాయని మంత్రి తెలిపారు.

హైదరాబాద్, ఆగస్టు 29: సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈరోజు(శనివారం) రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో సీజన్ వ్యాధుల పరిస్థితిపై ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు.

# ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ

## గడువు 4 వారాలు పొడిగించాలని విజ్ఞప్తి

- తెలంగాణలో 92.86 లక్షల ఓట్లు పోయాయన్న రేవంత్ రెడ్డి
- అర్హులైన వారు ఓటు కోల్పోకుండా సమగ్ర పరిశీలన జరపాలని విన్నపం
- ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రతను కల్పించాలన్న సీఎం



హైదరాబాద్: తెలంగాణలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల కమిషనర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఏకంగా 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన నోటీసులు, పరిశీలనలు వెలువడటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పౌరులెవరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసేందుకు సమగ్ర పరిశీలన అత్యవసరమని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం నిర్ణయించిన గడువులోగా నోటీసులకు స్పందించడం, అభ్యంతరాలు నమోదు చేయడం, అవసరమైన ఆధార పత్రాలను సమర్పించడం సాధారణ పౌరులకు సవాలుగా మారిందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు మిగతా..2లో

## తలక్రిందులుగా తపస్సు చేసినా.. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే



- ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
- నూతనకల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను ఇస్తున్నామన్నారు.

సూర్యాపేట, ఆగస్టు 29: ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసినా సంక్షేమం ఆగలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. (శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని నూతనకల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాల్లో మిగతా..2లో

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన



- మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ
- సెప్టెంబర్ 2 వరకు వర్షాల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని వెల్లడి
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

అమరావతి : బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్దిరోజుల్లో వర్షాలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో వేగంగా మారుతున్న ఈ వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల వాసులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపారు. మిగతా..2లో

## తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్

- ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ షెడ్యూల్ విడుదల
- సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్ పరీక్షలు
- మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరు
- రోజుకు మూడు షిఫ్టుల్లో పరీక్షల నిర్వహణ

హైదరాబాద్: తెలంగాణలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2026 విద్యా సంవత్సరానికి గాను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఈ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. మిగతా..2లో

## వైసీపీలో తనకు ఎదురైన అవమానాలపై విజయసాయి రెడ్డి బహిరంగ లేఖ




- సజ్జల రామకృష్ణారెడ్డి ఒక సమ్మక్కద్రోహి, టీడీపీ కోవర్ట్ అని సంచలన ఆరోపణలు
- పార్టీ ప్లీనరీలో తనపై సజ్జల భౌతికంగా దాడి చేసినా జగన్ మౌనంగా ఉన్నారన్న విజయసాయి
- వైసీపీలో ఇప్పుడు జగన్ నంబర్ 2, సజ్జల నంబర్ 1 అని తీవ్ర విమర్శలు
- ఆత్మగౌరవం చంపుకోలేకనే రాజ్యసభ పదవికి, పార్టీకి రాజీనామా చేశానని వెల్లడి

అమరావతి: రాజ్యసభ మాజీ సభ్యుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నేత విజయసాయి రెడ్డి రాజకీయంగా పెను దుమారం రేపారు. వైసీపీలో ఉన్నప్పుడు తనకు ఎదురైన పరిస్థితులు, అవమానాలను వివరిస్తూ

## మీ హెల్త్ మీ ఫోన్‌లోనే - గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత

# ప్రభుత్వానిది

- అల్లూరి జిల్లా అరకులోయ మండలంలో సీఎం చంద్రబాబు పర్యటన
- గన్నెలలో 10 ఆరోగ్య రథాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఏజెన్సీలో సంజీవని కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం



అమరావతి : ఏజెన్సీ ప్రాంతానికి వస్తే కొత్త శక్తి, ఉత్సాహం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అల్లూరు జిల్లా అరకులోయ మండలం గన్నెలలో 10 ఆరోగ్య రథాలను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఏజెన్సీలో సంజీవని కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అరకులోయ మండలం గన్నెలలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడుతూ అరకు మిగతా..2లో

## అమరావతిలో 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ



- పీవీ సింధు, గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి వారి అకాడమీలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించామన్న రవీంద్ర
- రాష్ట్రంలో 6 ప్రత్యేక అకాడమీలు ప్రారంభించామని వెల్లడి
- ప్రపంచంలో ఏ క్రీడా పోటీలు జరిగినా ఏపీ నుంచి ఒక్కరైనా ప్రాతినిధ్యం వహించాలనేది ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి

మొదటి పేజి తరువాయి

### బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

ఈ వర్షాల తీవ్రత సెప్టెంబర్ 2 వరకు కొనసాగే అవకాశం ఉందని, ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, రాజధాని హైదరాబాద్‌లో రానున్న 24 గంటల్లో ఆకాశం దట్టంగా మేఘావృతమై అప్పుడప్పుడు వాన చినుకులు పడే అవకాశం ఉందన్నారు. వర్షాలు, ఈదురుగాలుల సమయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని... చెట్లు, భారీ విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద నిలబడ వద్దని హెచ్చరించారు. వర్షం కురుస్తున్న సమయాల్లో వాహనదారులు ప్రయాణాల్లో వేగాన్ని తగ్గించి జాగరూకతతో వాహనాలు నడపాలని విపత్తు నిర్వహణ శాఖ కోరింది.

## ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ

వెళ్లిన వలస కూలీలు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలు స్వీకరించే సమయాన్ని మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని లేఖలో స్పష్టంగా కోరారు. దీంతో పాటు, అత్యధికంగా ఓటర్ల సంఖ్య ఉన్న హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో పరిశీలన ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను తక్షణమే నియమించాలని సూచించారు. గ్రామసభలు, పురపాలక వార్డుల్లో ఓటర్ల జాబితాను బిగ్గరగా చదివి వినిపించాలని, పట్టణ ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను వికేంద్రీకరించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్

ఈ ప్రత్యేక టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 వరకు వివిధ సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. సెప్టెంబర్ 8న పేపర్-1, పేపర్-2 (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) పరీక్షలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9వ తేదీన మిగిలిన మాధ్యమాలకు సంబంధించిన పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ, సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తూ, ఇప్పటికీ నిర్దేశిత అర్హత ప్రమాణాలను సాధించని ఉపాధ్యాయుల కోసమే ఈ ప్రత్యేక టెట్‌ను నిర్వహిస్తున్నారు. హాల్ టికెట్లు, ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ సందర్శించాలని విద్యాశాఖ సూచించింది.

### తలక్రిందులుగా తపస్సు చేసినా..

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

సుమారు మూడు వేల ఎకరాలకు సంబంధించిన భూమి పట్టాలను అందజేస్తున్నామన్నారు. పిల్లల చదువు కోసం, అవసరాల కోసం భూమిని అమ్ముకొనే అవకాశం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తన దృష్టికి తీసుకవచ్చారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పట్టాదార్ పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 'మీరు తలక్రిందులుగా తపస్సు చేసినా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది' అని మంత్రి స్పష్టం చేశారు. 63 వేల కోట్ల ఆడబిడ్డలకు సున్నా వడ్డీకి రుణాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు అందించామని తెలిపారు. సర్వే కోసం 70 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నామని.. ఈ సర్వేతో దొంగ పట్టాలను గుర్తించవచ్చని చెప్పారు. రాబోయే సంవత్సరన్నర కాలంలో ప్రతి అంగుళం సర్వే చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తే ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని ప్రతిపక్షాలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

### హిమాలయాల్లో 'మంచు' ముప్పు

## భారత్‌లో 195 హైరిస్క్ సరస్సులు

హిమాలయ పర్వతాల్లోని మంచు సరస్సులు బద్దలైతే ఎంతటి విధ్వంసం సంభవిస్తుందో నేపాల్ ఘటన స్పష్టం చేస్తోంది. అదే సమయంలో భారత్ లో కూడా వందల సంఖ్యలో ప్రమాదకర హిమానీనద సరస్సులు ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. దీంతో వాటిపై నిరంతర నిఘా, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఎంతవరకు సిద్ధంగా ఉన్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వే ప్రకారం, భారత హిమాలయ ప్రాంతంలో దాదాపు 7,500 హిమానీనద సరస్సులు ఉన్నాయి. వీటిలో సుమారు 10 శాతం కంటే దాదాపు 750 సరస్సులు సిక్కింలోనే ఉన్నట్లు అంచనా. వీటిలో 25 సరస్సులను అత్యంత ప్రమాదకరమైనవిగా గుర్తించారు. హిమాలయ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరగడం, మంచు కరుగుదల, వర్షపాతంలో మార్పులు వంటి పరిణామాలు ఆ సరస్సులపై ప్రభావం చూపుతున్నాయి.

### దిగువ ప్రాంతాల్లో విధ్వంసం!

హిమానీనదాల నుంచి కరిగిన మంచు, నీరు చేరి ఏర్పడే సరస్సులు కాలక్రమంగా భారీగా విస్తరించే అవకాశం ఉంటుంది. సరస్సులను చుట్టుముట్టిన మంచు, రాళ్ల గోడలు బలహీనపడితే ఒక్కసారిగా నీరు బయటకు రావచ్చు. దీనినే గ్లేషియల్ లేక్ ఔట్ బర్స్ట్ ఫ్లడ్(+శ్రీరాఖీ) అంటారు. ఇలాంటి వరదలకు భారీ నీటితోపాటు మట్టి, రాళ్లు, మంచు కూడా కలవడంతో దిగువ ప్రాంతాల్లో విధ్వంసం మరింత పెరుగుతుంది. అయితే భారత్ లో హిమానీనద సరస్సుల ముప్పు సిక్కింకే పరిమితం కాదు. గంగా నదీ పరివాహక ప్రాంతంలోనే సుమారు 4700 సరస్సులు ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఆ నదీ పరివాహక ప్రాంతం 2.5 లక్షల చదరపు కిలోమీటర్లకుపైగా విస్తరించి ఉంది. వీటిలో ఏదైనా అత్యంత ప్రమాదకర సరస్సు ఒక్కసారిగా బద్దలైతే దిగువ ప్రాంతాల్లోని గ్రామాలు, పట్టణాలు, రహదారులు, వంతెనలు, విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర కీలక మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ముఖ్యంగా పర్వత ప్రాంతాల్లో లోయలు ఇరుకుగా ఉండటంతో వరద ప్రవాహం మరింత వేగంగా కిందకి దూసుకెళ్లే ప్రమాదం ఉంటుంది.

### సౌత్ లొనాక్ విపత్తు మర్చిపోలేం

భారత్ ఇప్పటికే ప్రమాదాన్ని చవిచూసింది. 2023 అక్టోబర్ 3వ తేదీన సిక్కింలోని సౌత్ లొనాక్ సరస్సులు వద్ద భారీ విపత్తు సంభవించింది. సరస్సులోకి భారీగా మంచు, రాళ్లు విరిగిపడటంతో ఒక్కసారిగా పెద్ద అల ఏర్పడింది. సుమారు 20 మీటర్ల ఎత్తున ఎగిసిన ఆ నీటి అల దిగువ ప్రాంతాల వైపు దూసుకెళ్లింది. ఆ వరద ప్రవాహానికి జల విద్యుత్ ప్రాజెక్టులు, వంతెనలు, రహదారులు, నివాస ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆ ఘటన హిమానీనద సరస్సుల ప్రమాద తీవ్రతను దేశం ముందు స్పష్టంగా ఉంచింది. నేపాల్ లో జరిగిన తాజా విపత్తు మరో కోణాన్ని బయటపెట్టింది. మంచు లేదా రాళ్లు విరిగిపడటం, ఆ తర్వాత భారీగా మట్టి, రాళ్ల ప్రవాహం ఏర్పడటం, తాత్కాలికంగా సరస్సు ఏర్పడటం, చివరకు ఆకస్మిక వరదగా మారడం, ఇలా ఒకదాని తర్వాత ఒకటి వరుసగా జరిగే ప్రమాదాలను క్యాస్కేడింగ్ హజార్డ్స్ అంటారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సభ్యుడు కృష్ణ వత్స ప్రకారం, ఇలాంటి పరిణామాలు చాలా వేగంగా చోటుచేసుకోవచ్చు. దిగువ ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయడానికి చాలా తక్కువ సమయం ఉండే అవకాశం ఉంది. "ప్రస్తుతం హిమాలయాల్లో సుమారు 200 హిమానీనద సరస్సులు ఉండగా, వాటిలో కనీసం 50 నుంచి 60 వరకు అధిక ప్రమాదకరమైనవిగా వర్గీకరణ జరిగింది. ఉష్ణోగ్రతలు పెరిగి హిమానీనదాలు కరగడంతో సరస్సుల వంటి నిర్మాణాల్లో భారీ పరిమాణంలో కరిగిన నీరు పేరుకుపోతుంది. ఒకవేళ భూకంపం సంభవించినా లేదా సరస్సు గట్లలో పగుళ్లు ఏర్పడినా, ఎత్తైన ప్రదేశాల్లో ఉన్న నీరు అపారమైన వేగంతో కిందికి దూసుకువస్తుంది. ఇది ఆ ప్రవాహాన్ని ఉగ్రరూపం దాల్చే వరదగా మార్చి, దాని మార్గంలో ఉన్న ఇళ్లు, హోటళు ,, రోడ్లు లేదా వంతెనలు వంటి ప్రతిదాన్నీ కొట్టుకుపోతుంది."

### సీజనల్ వ్యాధులను తేలికగా తీసుకోవద్దు

## మంత్రి దామోదర రాజనర్సింహ



గతేడాదితో పోలిస్తే డయేరియా, డిసెంట్రీ కేసులు కూడా తక్కువగా నమోదు అయినట్లు తెలిపారు. టైఫాయిడ్ కేసులు స్వల్పంగా పెరిగాయన్నారు. కేసులు పెరుగుతున్న జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ఫీవర్ సర్వేలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి జ్వరం కేసును పర్యవేక్షించి.. అవసరమైన పరీక్షలు, చికిత్స అందించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఐఎల్ఐ, స్వైన్‌ఫ్లూ కేసులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఐఎల్ఐ కేసులపై రోజువారీగా పర్యవేక్షించాలని రాజనర్సింహ తెలిపారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా పూర్తిగా నియంత్రణలోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు. దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నిల్వ నీటి తొలగింపు, లార్వా నిర్మూలన, ఫాగింగ్ కొనసాగించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కంటే.. ముందస్తు నివారణే లక్ష్యమన్నారు. ప్రతి జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల కేసులను ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

# అమరావతిలో 2,500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ

మొదటి పేజి తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను క్రీడారంగంలో ప్రపంచ స్థాయిలో నిలిపేందుకు కూటమి ప్రభుత్వం భారీ ప్రణాళికలు రచిస్తోంది. తిరుపతిలో జరిగిన అంతర్జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు సభలో పాల్గొన్న మంత్రులు కొల్లు రవీంద్ర, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి... రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తీసుకోబోతున్న కీలక నిర్ణయాలను వెల్లడించారు. భారతదేశానికే ఆదర్శంగా రాజధాని అమరావతిలో 2,500 ఎకరాల విస్తీర్ణంలో భారీ 'స్పోర్ట్స్ సిటీ'తో పాటు 'స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు కొల్లు రవీంద్ర తెలిపారు. క్రీడలను క్షేత్రస్థాయిలో ప్రోత్సహించడానికి పీవీ సింధు, పుల్లెల గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రముఖ క్రీడాకారుల అకాడమీలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించిందని పేర్కొన్నారు.



శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు గ్రామీణ ప్రతిభను వెలికితీసేందుకు 6 ప్రత్యేక అకాడమీలను ప్రారంభించామని, ప్రపంచంలో ఏ క్రీడా పోటీలు జరిగినా ఏపీ నుంచి కనీసం ఒక్కరైనా ప్రాతినిధ్యం వహించాలనేది ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. విశాఖలో ప్రధాని మోదీ సమక్షంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 5 లక్షల మంది పాల్గొని రికార్డు సృష్టించారని గుర్తు చేస్తూ, రాష్ట్రాన్ని 'హెల్దీ, వెల్దీ అండ్ హ్యాపీ స్టేట్'గా తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు ఆలోచన అని చెప్పారు. రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనకు రాష్ట్రాన్ని వైజాగ్, అమరావతి, తిరుపతిగా 3 జోన్లుగా విభజించినట్లు తెలిపారు. క్రీడా పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు నెల్లూరు పరిసర ప్రాంతాల్లో 1,000 ఎకరాల్లో 'స్పోర్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్' ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే తిరుపతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు నిర్మిస్తున్నామని, మంత్రి నారా లోకేశ్ సూచనల మేరకు సీఎస్ఆర్ నిధులతో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానాలను అభివృద్ధి చేసి గ్రామీణ యువతకు క్రీడా సదుపాయాలు మెరుగుపరచనున్నట్లు వివరించారు.

# మీ హెల్త్ మీ ఫోన్‌లోనే - గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ప్రభుత్వానిది

మొదటి పేజి తరువాయి

కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకొచ్చామన్నారు. ఆ రోజుల్లోనే ఆయుర్వేద వైద్యం గిరిజనులకు అందించిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని గుర్తు చేశారు. ఆయన సేవలకు గుర్తుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు పెట్టామని స్పష్టం చేశారు. ఏజెన్సీలో సంజీవని కార్యక్రమానికి శ్రీకారం: "సంజీవని" యాప్ ఓ గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. మీకు అనారోగ్యం వస్తే విశాఖ, పాడేరు వెళ్లాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు మీ ఆరోగ్యం మీ ఫోన్‌లో ఉందని, ఎక్కడికి వెళ్లినా మీ ఆరోగ్యం ఫోన్‌లో చెక్ చేసుకోవచ్చని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ ను క్రోడీకరించి ఆరోగ్యాన్ని రక్షిస్తామన్నారు. ప్రతి ఒక్క గిరిజన బిడ్డకు మెరుగైన ఆరోగ్యం ఇవ్వాలని సంకల్పించామన్నారు. గిరిజనుల ఆరోగ్యం కాపాడే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. ఏజెన్సీ ఏరియాలో మరికొన్ని సెల్ టవర్లు పెట్టించి కనెక్టివిటీ పెంచుతామన్నారు. 3 నెలల్లో అల్లూరి జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్లు: "ఏ వైద్య పరీక్ష అయినా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిపేలా ఏర్పాట్లు చేస్తాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే. గిరిజనులకు 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తున్నాం. దీంతో నేను సంతృప్తి చెందడం లేదు. గిరిజన ప్రాంతంలో ఉన్న ఉద్యోగాలన్నీ గిరిజనులకే దక్కాలనేది ఈ ప్రభుత్వ విధానం. అందరికీ ఆమోదయోగ్యమైన జీవోను మళ్లీ తీసుకువస్తామని హామీ ఇస్తున్నా. వీలైనంత త్వరగా అన్ని గ్రామాలకు రోడ్లు వేసేలా చర్యలు తీసుకుంటాం. అరకు కాఫీకి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చాం. ఏజెన్సీ ప్రజలకు ఆదాయం అరకు కాఫీ, మిరియాల నుంచి వస్తోంది" అని సీఎం తెలిపారు. పారదర్శకంగా 16 వేలమందికి పోస్టులిచ్చాం: ఒక్క రూపాయి కూడా అవినీతి జరగకుండా డీఎస్సీ నిర్వహించామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారదర్శకంగా 16 వేలమందికి టీచర్ పోస్టులిస్తే ఏడాది తర్వాత గొడ్డలి పార్టీ రాద్ధాంతం చేస్తోందని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ హయాంలో ఏపీపీఎస్సీలో అక్రమాలకు పాల్పడి, నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు గన్నెల పంచాయతీ ఆర్.కె.నగర్‌లో ప్రజలతో సీఎం చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సేవలు, ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. గర్భిణీతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ గ్రామంలో 47 ఇళ్లు, 189 మంది జనాభా ఉండగా,



ఇక్కడ పాపులేషన్ మేనేజ్‌మెంట్ బాగుందని, అందుకు గల విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఓ మహిళ తన కుమార్తె నీట్ శిక్షణలో ఉందని తెలుపగా శెభాష్ అన్న ముఖ్యమంత్రి. అందరూ ఇదే స్ఫూర్తితో పిల్లలని చదివించాలన్నారు. మహిళలతో మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ఏం చేస్తున్నారు? ఏం చేయబోతున్నారు? అని ప్రశ్నించారు. ఆర్.కె.(రామకృష్ణ) నగర్ లో మొత్తం 16 మందితో సీఎం మాట్లాడారు. వారందరి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు మీ వరకు చేరుతున్నాయా అని ఆరా తీశారు. చంద్రబాబు రాకను పురస్కరించుకొని ఆర్.కె.నగర్ మహిళలు, చిన్నారులు థింసా నృత్యంతో స్వాగతం పలికారు.

# వైసీపీలో తనకు ఎదురైన అవమానాలపై విజయసాయి రెడ్డి బహిరంగ లేఖ

మొదటి పేజి తరువాయి

ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిపై నిప్పులు చెరుగుతూ సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ బహిరంగ లేఖను విడుదల చేశారు. తనపై "నమ్మకద్రోహి" అంటూ వైసీపీలోని ఓ వర్గం దుష్ప్రచారం చేయిస్తున్నందునే ఈ లేఖ రాయాల్సి వస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ లేఖలో ఆయన చేసిన ఆరోపణలు, వెల్లడించిన విషయాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.

సజ్జల ఒక నమ్మకద్రోహి, టీడీపీ కోవర్ట్

"నేనే గనక నమ్మకద్రోహిని అయితే, ఆనాడే సజ్జల మాదిరిగా కాంగ్రెస్‌తో సంధి చేసుకుని సీబీఐ, ఈడీ చార్జిషీట్లలో నా పేరు లేకుండా చేసుకునేవాడిని. జగన్‌గారికి నమ్మకస్తుడిననే ఒకే ఒక్క కారణంతో ప్రతి చార్జిషీట్‌లో నన్ను ఏ-2గా చేర్చారు. జగన్‌గారు 16 నెలలు జైల్లో ఉంటే, నేను 15 నెలలు జైల్లో ఉన్నాను. నమ్మకద్రోహం నా రక్తంలో ఉంటే అప్పుడే అప్రూవర్‌గా మారేవాడిని" అని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. 2024 ఎన్నికల తర్వాత కూడా తనకు సంబంధం లేని లిక్కర్ స్కామ్‌లో ఏ-5గా, కాకినాడ సీపోర్టు కేసులో ఏ-2గా తనను చేర్చారని, కానీ ఈ రెండున్నర ఏళ్ల టీడీపీ పాలనలో "సకల శాఖల మంత్రి" అయిన సజ్జల పేరు ఒక్క చార్జిషీట్‌లో కూడా లేకపోవడం గమనార్హమన్నారు. జగన్‌కు వెన్నుపోటు పొడుస్తూ, టీడీపీతో కలిసి ఎలా పనిచేయాలో, కేసులు లేకుండా ఎలా చూసుకోవాలో ఆ "కోటరీ నాయకుడికి" తెలిసినంత తనకు తెలియదని ఎద్దేవా చేశారు.

ప్లీనరీలో భౌతిక దాడి.. జగన్ ప్రేక్షకపాత్ర

2022లో మంగళగిరిలో జరిగిన పార్టీ ప్లీనరీలో సజ్జల రామకృష్ణారెడ్డి తనపై నేరుగా భౌతికంగా దాడి చేశారని, ఈ విషయం జగన్‌కు తెలిసినా ప్రేక్షకపాత్ర వహించారని విజయసాయి రెడ్డి సంచలన ఆరోపణ చేశారు. పార్టీలో ఉన్న ఇతర నాయకులు కూడా ఈ ఘటనను చూశారని తెలిపారు. అప్పటికే సజ్జల చేతిలో జగన్ బందీ అయిపోయారని, అందుకే తనను పూర్తిగా పక్కనపెట్టేందుకు ఎమ్మెల్యేలు, ఎంపీల సమావేశంలో "సాయన్నకు వయసైపోయింది, ముసలోడైపోయాడు" అంటూ అనుబంధ సంఘాల బాధ్యతల నుంచి తప్పించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఉత్తరాంధ్ర, గుంటూరు నుంచి తిరుపతి వరకు ఉన్న జిల్లాల ఇంచార్జ్ బాధ్యతల నుంచి, చివరకు కోర్ కమిటీ నుంచి కూడా తొలగించారని వివరించారు. ఇలాంటివి మొత్తం 74 అవమానాలు జరిగాయని, ఎన్నో విషయాలు కడుపులోనే దాచుకున్నానని అన్నారు.

సకల శాఖల మంత్రిగా సజ్జల.. జగన్‌కు గోడ కట్టారు

"2019లో పార్టీ ఘనవిజయం సాధించిన తర్వాత సజ్జల ప్రమేయం శృతిమించింది. పరిపాలన జగన్‌గారు చేశారా లేక సజ్జల 'సకల శాఖల మంత్రి'గా, రాజ్యాంగేతర శక్తిగా తన ముఠాతో చేశారా? ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు సైతం అపాయింట్‌మెంట్లు ఇవ్వకుండా జగన్‌ను కలవనీయకుండా గోడ కట్టింది సజ్జల కాదా?" అని విజయసాయి రెడ్డి తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. పెద్దిరెడ్డి, బొత్స, వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి వంటి సీనియర్ నేతలందరినీ రీజినల్ కోఆర్డినేటర్లుగా పెట్టి, అందరూ చీఫ్ కోఆర్డినేటర్ సజ్జలకు రిపోర్ట్ చేయాలన్న ఆదేశాలు తనకు ఆమోదయోగ్యం కాలేదన్నారు. అందుకే తన ఆత్మగౌరవాన్ని చంపుకుని పనిచేయలేక, నాలుగేళ్ల రాజ్యసభ పదవీకాలాన్ని ముందే వదులుకుని పార్టీకి కూడా రాజీనామా చేశానని స్పష్టం చేశారు.

వైసీపీలో నంబర్ 2 జగన్.. నాది కోవర్ట్ రాజకీయం కాదు

"ఇప్పుడు వైసీపీలో నంబర్ 2 ఎవరంటే జగన్‌గారు. నంబర్ 1 ఎవరంటే 'సకల శాఖల మంత్రి' సజ్జల" అని విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు. ఆ కొత్త నంబర్ వన్‌కు నమస్కారాలు, సాష్టాంగాలు పెడుతూ తాను సర్దుకుపోలేనని, అందుకే పార్టీ నుంచి బయటకు వచ్చానని తెలిపారు. తాను జగన్‌కు ఎన్నడూ ద్రోహం చేయలేదని, చేయబోనని స్పష్టం చేశారు. పార్టీని కబ్జా చేసి, జగన్‌ను మోసం చేస్తూ కోవర్ట్ రాజకీయం చేయడం తనకు చేతకాదని, తాను ప్రజాస్వామ్యబద్ధంగా నేరుగా గెలిచేందుకే యుద్ధం చేస్తానని, అందుకే కొత్త పార్టీ పెడుతున్నానని ప్రకటించారు. పార్టీలో ఎవరు కోవర్టుగా పనిచేస్తున్నారో కార్యకర్తలు, అభిమానులు ఆలోచించుకోవాలని పిలుపునిచ్చారు. మరో సందర్భంలో మీడియా ద్వారా మరిన్ని నిజాలు తెలియజేస్తానని తన లేఖను ముగించారు.

# నేపాల్ టూ ఉత్తరాఖండ్- హిమాలయ దేశాలు, రాష్ట్రాల్లో 'ఆగస్టు' భయాలు

మొదటి పేజి తరువాయి

సరస్సులు విస్ఫోటనం చెందడానికి వేగంగా పరిస్థితులను సృష్టిస్తున్నాయి. అందుకే భారత్, నేపాల్ తదితర దేశాల్లో ఆగస్టు నెలలో పదే పదే అనేక విషాదకర సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ఘటనల కారణంగా చాలా సార్లు గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకుపోయాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో భారత్, నేపాల్‌లో ఆగస్టు నెలలో సంభవించిన ప్రకృతి విపత్తుల గురించి ఈటీవీ భారత్ ప్రత్యేక కథనం.

28 ఏళ్ల క్రితం ప్రారంభం

1998 ఆగస్టు 18న ఉత్తరాఖండ్ పిథోర్‌గఢ్ జిల్లాలోని కాళీ లోయలో ఉన్న మాల్పా గ్రామంపై ఒక భారీ పర్వత భాగం కూలిపోయింది. ఈ విషాదంలో కైలాస మానసరోవర్ యాత్ర చేస్తున్న 60 మంది యాత్రికులతో సహా 221 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన యావత్ దేశాన్ని అప్పట్లో తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటన గురించి ప్రముఖ భూవిజ్ఞాన శాస్త్రవేత్త బీడీ జోషీ ఈటీవీ భారత్‌కు వివరించారు "ఇది కేవలం ఆకస్మిక కొండచరియ విరిగిపడటం మాత్రమే కాదు. నిజానికి భారీ వర్షపాతం వల్ల పెరిగిన నీటి ఒత్తిడి, ముందు నుంచే ఉన్న బలహీనమైన రాతి నిర్మాణాలు, ఆ ప్రాంతపు భౌగోళిక పరిస్థితులు వంటి అనేక కారణాల కలయిక ఈ భారీ శిథిల ప్రవాహానికి కారణమైంది. హిమాలయాలలో వర్షం కేవలం నీటిని మాత్రమే కాకుండా తరచుగా పర్వతాలనే కూల్చివేస్తుందనడానికి మాల్పా ఘటన ఒక సజీవ ఉదాహరణగా నిలుస్తుంది" అని బీడీ జోషీ తెలిపారు.

లద్దాఖ్ విషాదం

2010 ఆగస్టు 6న లద్దాఖ్‌లోని లేహ్‌లో రాత్రిపూట సంభవించిన మేఘ విస్ఫోటనం అతి తక్కువ సమయంలో కుండపోత వర్షాన్ని కురిపించింది. తత్ఫలితంగా సంభవించిన ఆకస్మిక వరదలు లేహ్, చుట్టుపక్కల గ్రామాల్లో తీవ్ర విధ్వంసం సృష్టించాయి. వరదలు, శిథిలాలు పడిన ఘటనల్లో దాదాపుగా 255 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడ్డారు. ఇళ్లు, రోడ్లు, కీలకమైన మౌలిక సదుపాయాలు శిథిలాల కింద కూరుకుపోయాయి.

నేపాల్ వరదలు- 2017

2017 ఆగస్టులో నేపాల్‌లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. దీంతో పలు ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. మరికొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రకృతి విపత్తు కారణంగా 143 మంది మరణించారు. ఈ వరదల వల్ల దాదాపు 17 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు. దాదాపు 65,000 ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అనేక జిల్లాల్లో రహదారి, సమాచార వ్యవస్థలు కుప్పకూలాయి. ఇది ప్రపంచంలోని ప్రధాన ప్రకృతి వైపరీత్యాలలో ఒకటిగా నిలిచింది.

ఉత్తరాఖండ్‌లో విపత్తులు

ఉత్తరాఖండ్‌లోని చమోలి జిల్లాలో 2019 ఆగస్టులో భారీ వర్షాలు పడ్డాయి. దీంతో జిల్లాలోని అనేక గ్రామాల్లో కొండచరియలు విరిగిపడి ఆరుగురు మరణించారు. అలాగే 2021 ఫిబ్రవరి 7న చమోలి జిల్లాలోని రైనీ ప్రాంతంలో భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. రిషిగంగా, ధౌలిగంగా లోయలలో ఆకస్మికంగా, వినాశకరమైన వరదలు సంభవించాయి. దీంతో రిషిగంగా జలవిద్యుత్ ప్రాజెక్ట్ పూర్తిగా ధ్వంసమైంది. తపోవన్-విష్ణుగడ్ ప్రాజెక్ట్ కూడా తీవ్రంగా దెబ్బతింది. అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. పెద్ద సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. కాగా, భారీ శిలలు కూలిపోవడం, మంచు గడ్డలు కరిగిపోవడం వల్ల సంభవించిన ఆకస్మిక వరదే ఈ విపత్తుకు కారణమని శాస్త్రీయ అధ్యయనాలు పేర్కొన్నాయి. హిమాలయల్లో విపత్తు సంభవించడానికి ఆకాశం నుంచి వర్షం కురవాల్సిన అవసరం లేదని, వేల మీటర్ల ఎత్తు నుంచి మంచు, రాళ్లు కూలిపోవడం కూడా కింద ఉన్న లోయ మొత్తాన్ని నాశనం చేయగలదని రైనీ ఘటన ప్రపంచానికి నిరూపించింది.

వరదలతో హిమాచల్, ఉత్తరాఖండ్ అతలాకుతలం

హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 2023 ఆగస్టులో భారీ వర్షాలు కురిశాయి. దీంతో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ విపత్తు వల్ల ఇరు హిమాలయన్ రాష్ట్రాలు అతలాకుతలం అయ్యాయి. రోడ్లు, వంతెనలు కూలిపోయాయి. నివాస ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా పర్వత వాలు ప్రాంతాలలో నీరు నిలిచిపోయి, వాటి సహజ స్థిరత్వాన్ని దెబ్బతీసింది. దీంతో అనేక ప్రాంతాలలో ఆకస్మిక కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించాయి. 2024 ఆగస్టులో నేపాల్‌లోని థామే ప్రాంతంలో ఒక హిమానీనద సరస్సు ఉప్పొంగి ఆకస్మిక వరదకు కారణమైంది. ఈ సంఘటన హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఒక కొత్త ప్రమాదాన్ని వెలుగులోకి తెచ్చింది. ఎత్తైన ప్రదేశాల్లోని సరస్సులు అకస్మాత్తుగా ఉప్పొంగి, వాటి నీటిని విధ్వంసకర శక్తితో దిగువ లోయల్లోకి పంపుతాయని తెలియజేసింది. ఈ ముప్పు కేవలం వర్షపాతం నుంచే కాకుండా వేల మీటర్ల ఎత్తులో ఉన్న మంచు, హిమానీనదాల మధ్య నీరు పేరుకుపోవడం వల్ల కూడా తలెత్తుతుందని వెల్లడించింది.

# ఖర్గే సభా వేదికను శుద్ధి చేయడం నేరమే- వెంటనే నమోదు చేయాలి

మొదటి పేజి తరువాయి

రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించింది. అలాంటి చర్యలు నేరం' అని రాహుల్ అన్నారు.

### 'బీజేపీ, ఆర్ఎస్ఎస్ కు చెందిన వారే'

అయితే ఆ ఘటనలో ఆర్ఎస్ఎస్, బీజేపీకి చెందిన వారే ఉన్నారని, ఉత్తరాఖండ్ బీజేపీ అధ్యక్షుడు మహేంద్ర భట్ శుద్ధీకరణ కార్యక్రమాన్ని సమర్థించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. 'బీజేపీ ఉత్తరాఖండ్ అధ్యక్షుడే శుద్ధీకరణను సమర్థిస్తున్నారు. అదే సమయంలో ప్రధాని మోదీ తాను అన్ని కులాలకు చెందిన వ్యక్తినని చెబుతున్నారు. మరి దళిత నాయకుడికి జరిగిన అవమానంపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?' అంటూ ప్రశ్నించారు. ఇక ఆగస్టు 13వ తేదీన రాజ్యసభలో ఆ అంశాన్ని మల్లికార్జున ఖర్గే ప్రస్తావించారని రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఘటనకు పాల్పడిన వారిపై అంటరానితన నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ఖర్గే డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 'కాంగ్రెస్ అధ్యక్షుడి తరఫున మేం న్యాయం కోరుతున్నాం. ఉత్తరాఖండ్ లో ఖర్గేకు న్యాయం జరగాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయనకు న్యాయం జరిగే చూడాలి' అని రాహుల్ అన్నారు.

### 'దళితలను గౌరవించేందుకు బీజేపీ సిద్ధంగా లేదు'

ఘటనను కేవలం ఒక రాజకీయ వివాదంగా చూడకూడదని, దేశంలో కుల వివక్షకు సంబంధించిన సమస్యగా చూడాలని రాహుల్ కోరారు. దళితలను గౌరవించేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధంగా లేవని ఆరోపించారు. దేశంలో దళితులపై వివక్ష ఇంకా కొనసాగుతోందని అన్నారు. రాజ్యాంగం ఇలాంటి వివక్షను నిషేధించినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో దళిత పిల్లలను పాఠశాలల్లో మరుగుదొడ్లు శుభ్రం చేయించడం, నేలలు ఊడ్చించడం వంటి ఘటనలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు చేశారు. గ్రామాల్లో సామూహిక బావుల నుంచి దళితులకు నీళ్లు తీసుకునేందుకు అనుమతి ఇవ్వని ఘటనలు ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. కొన్ని టీ దుకాణాల్లో దళితుల కోసం ప్రత్యేకంగా పేపర్ లేదా ప్లాస్టిక్ కప్పులు, ఇతరుల కోసం గాజు కప్పులు ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. దళిత వరుడు గుర్రంపై ఊరేగింపుగా వెళ్లే సమయంలో దాడులకు గురవుతారనే భయంతో హెల్మెట్ ధరించే పరిస్థితులు కూడా ఉన్నాయని అన్నారు. ఇదే మన దేశ వాస్తవ పరిస్థితి అంటూ వ్యాఖ్యానించారు.

### 'రెండు సిద్ధాంతాల మధ్య పోరాటం'


దేశంలో ప్రస్తుతం రెండు సిద్ధాంతాల మధ్య పోరాటం జరుగుతోందని రాహుల్ గాంధీ అన్నారు. ఒకవైపు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ వంటి నాయకుల ఆలోచనలతో రూపొందిన రాజ్యాంగం ఉందని, మరోవైపు బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. 'వేల సంవత్సరాలుగా దళితులపై హింస, వివక్ష కొనసాగింది. రాజ్యాంగం దాన్ని చట్టవిరుద్ధం చేసింది. అయినప్పటికీ నేటికీ ఇలాంటి ఘటనలు కనిపిస్తున్నాయి' అని అన్నారు. అదే విషయాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, రాజస్థాన్ కాంగ్రెస్ నేత టికారామ్ జూలీ, కేంద్ర మాజీ మంత్రి జితిన్ రామ్ మాంఝీ వంటి దళిత నేతలు వేర్వేరు సందర్భాల్లో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నారని రాహుల్ పేర్కొన్నారు. ఒక దళితుడు ఎంత విజయవంతమైతే, అతడిపై దాడులు అంత తీవ్రంగా ఉంటాయని అన్నారు. అయితే హల్ద్వానీ ఘటనపై కాంగ్రెస్ విమర్శలు

# సంపాదకీయం

## 'తెలుగు తక్కువ' తరానికి దారేది?

ఏడాదికి రెండుసార్లు.. ఇంకా కచ్చితంగా చెప్పాలంటే ఆర్నెల్లకోసారి మనకు తెలుగు భాష గుర్తొస్తుంది. ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం, ఇంకో ఆర్నెల్లకు ఆగస్టు 29న తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా భాష గురించి మాట్లాడుకుంటాం. తెలంగాణ ఏర్పడిన తరువాత సెప్టెంబర్ 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా పాటిస్తున్నారు. ఏమైనా, భాష గురించి ఈ రోజుల్లో చర్చించుకోవటానికైనా ఈ 'దినోత్సవాలు' పనికొస్తున్నాయి. తెలుగు భాషకు ఇంగ్లీష్ వల్ల పెనుప్రమాదం వచ్చిందని ఈ సందర్భంగా ఉపన్యాసాలు ఇవ్వటం, అందులో మీడియా భాష మీద నాలుగు రాళ్ళేసి వెళ్ళటం క్రమం తప్పకుండా జరుగుతోంది. వాడుక భాషలో ఇంగ్లీష్ మాటలు ఎక్కువగా వస్తున్నాయనే విమర్శ ఉన్నమాట నిజం. ఇంగ్లీష్ మీడియం చదువులు ఒకవైపు, మీడియాలో అనవసరపు ఇంగ్లీష్ మాటల వాడకం ఇంకోవైపు ఈ పరిస్థితిని మరింత దిగజారుస్తూ వస్తున్నాయి. అయితే, సంస్కృతం వాడకం సంగతేంటి? 'జనని సంస్కృతంబు ఎల్ల భాషలకు' అనే మాట నిజమే అయినా, ఇంకా ఎంత కాలం అదే సంస్కృతంతో తెలుగుకి దూరమవుదాం? 'వాడుక భాష' అనకుండా 'వ్యావహారిక భాష' అనటంలోనే మనకున్న సంస్కృత ప్రేమ అర్థమవుతోంది. ఏదైనా ఒక ఇంగ్లీష్ మాట వస్తే దాన్ని తెలుగులో చెప్పాలనుకున్నప్పుడు మనం సంస్కృతాన్ని ఆశ్రయిస్తున్నాం. మీడియాలో ఇప్పటికీ అదే జరుగుతోంది. మొబైల్ ఫోన్‌ను చరవాణి అని, ఇంటర్నెట్‌ను అంతర్జాలం అని రాస్తున్నాయి. కేవలం ఇంగ్లీష్ వాడకూడదనే అభిప్రాయంతోనే ఇలాంటి అనువాదాలకు దిగుతున్నట్టు ఉంది తప్ప సామాన్యులకు అర్థం కావాలన్న అభిప్రాయం ఉన్నట్టు కనబడడం లేదు. పైగా, ఎక్కువమంది మెచ్చి ఆహ్వానించి వాడటం మొదలుపెట్టినప్పుడే ఇలాంటి మాటలకు సార్వజనీనత వస్తుంది. ఔటర్ రింగ్ రోడ్‌ను బాహ్య వలయ రహదారి అని అనువదించటం వల్ల ఒరిగేదేమీలేదు. ఇంకా వీలైతే 'చుట్టుదారి' లాంటి మాట అయితే జనం అర్థం చేసుకుంటారు. సామాన్య జనం 'ఇళ్ళు కడతారు'. మీడియా వాళ్ళు మాత్రం 'గృహాలు నిర్మిస్తారు'. జనం కొత్త బట్టలు వేసుకుంటారు. కానీ మీడియా రాతల్లో మాత్రం 'నూతన వస్త్రాలు ధరిస్తారు'. అసలు ఏ మాత్రమూ ఆలోచించకుండానే మీడియాలో చాలా సందర్భాలలో 'నూతన' అని వాడుతున్నారు తప్ప జనం మాటల్లో వాడే 'కొత్త' జోలికి పోవటం లేదు. 'అనంతరం' బాగుంటుంది గాని తరువాత నచ్చదెందుకో? జనం 'ఒప్పుకుంటారు' గాని మీడియా వాళ్ళు మాత్రం 'అంగీకరిస్తారు'. 'పుట్టారు' బదులు 'జన్మించారు' అంటారు. 'వాడకం' బదులు వినియోగం అంటేనే తృప్తిగా ఉంటోంది. 'కోప్పడ్డారు' బదులు 'ఆగ్రహించారు' అని వాడాల్సిన అవసరం ఏమొచ్చింది? గెలిచారు అనటానికి బదులు విజయం సాధించారు అని, అమ్మకం బదులు విక్రయం అని, ఓడినవాళ్లను పరాజితులు అని, 'మెచ్చుకున్నారు' బదులు 'అభినందించారు' అని, ఎగతాళి బదులు అపహాస్యం అని, పుకార్లు బదులు వదంతులు అని రాయటం, చెప్పటం నిజం కాదా? మనం రాసేటప్పుడు ఆ మాట సామాన్య జనం వాడుతున్నదా, కాదా అనేది ఒక్క క్షణమైనా ఆలోచిస్తున్నామా? తరచూ తెలుగుభాష గురించి ఆవేదన వెళ్లగక్కే ఒక ఆచార్యులవారు ఈ మధ్యనే తన అనుభవాన్ని పంచుకున్నారు. చాలా పెద్ద చికిత్సాలయానికి వెళ్ళి 'దంతవైద్యునితో కలిసేది ఉంది' అని అక్కడున్న మహిళతో అంటే ఆమె ఏగాదిగా చూసిందట. 'డెంటిస్ట్ అపాయింట్‌మెంట్ ఉంది' అన్నప్పుడు ఆమెకు అర్థమైందట. ఈ పరిస్థితికి తెలుగు వాళ్ళందరినీ సిగ్గుపడవలసిందిగా కోరతున్నారాయన. దంత వైద్యుడనే సంస్కృతం జోలికి పోకుండా, దుష్టసమాసమంటూ చాదస్తానికి పోకుండా 'పళ్ల డాక్టర్' అని అడిగి ఉంటే సరిపోయేది. జనం నోళ్లలో నానే 'బడి'ని 'పాఠశాల' చేసి అదే రుద్దాలని చూడటం వల్ల చివరికి 'స్కూలు' స్థిరపడిపోయింది. 'పై చదువులకు' అని జనం మాట్లాడుకుంటూ ఉంటే మీడియా మాత్రం 'ఉన్నత విద్యాభ్యాసం కోసం' నుంచి దిగిరాలేదు. ఈలోగా 'హయ్యర్ స్టడీస్' అని మాట్లాడే తరం వచ్చేసింది. అతిగా ఇంగ్లీష్ వాడవద్దని చెప్పాలి తప్ప చీటికి మాటికి సంస్కృతాన్ని ఆశ్రయించటం తగ్గించుకోమని ఎవరైనా చెప్పినా సంస్కృత ప్రేమికులకు కోపమొస్తుంది. వందల ఏళ్లనాటి పరాయిభాష కంటే వేల ఏళ్ల నాటి మన సంస్కృతం మెరుగు అనేది వీళ్ళ సమాధానం. ఒకప్పటి గ్రాంథికం నుంచి ఇప్పుడున్న స్థాయికి రావటానికి అవిశ్రాంత పోరాటం జరిపి, వ్యావహారిక భాషోద్యమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళినవాడు గిడుగు రామమూర్తి. కొంతమంది పండితులు ఆయన వాదనతో ఏకీభవించి సరళ గ్రాంథికంలో రచనలు మొదలుపెట్టారు. ఆ తరువాత పత్రికలు కూడా అదే బాట పట్టాయి. తాపీ ధర్మారావు లాంటివాళ్లు చొరవతీసుకున్నారు. శిష్టవ్యావహారికంలో రాయటం మొదలుపెట్టారు. 'వారు పరమపదంబు జెందె' నుంచి 'వారు పరమపదించారు' దాకా తీసుకురాగలిగారు. ఆ తరువాత తరాల్లో మరింత సరళమై 'వారు చనిపోయారు' దాకా రావటం చూస్తున్నాం. గిడుగు తరువాత కూడా వ్యావహారిక భాష మీద మరింత ఆలోచన జరిగింది. 1970లలో కూడా యూనివర్సిటీల పాఠ్యగ్రంథాలు గ్రాంథికంలోనే ఉండటం మీద చర్చ మొదలైంది. ప్రభుత్వ కార్యకలాపాలు, యూనివర్సిటీ పరీక్షలు, పరిశోధనాపత్రాలు శిష్టవ్యావహారికంలో అనుమతించాలంటూ 1971లో ఆంధ్రా యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్‌లో ప్రవేశపెట్టిన తీర్మానం ఒక చరిత్రాత్మక ఘట్టం. దీనిమీద 11 మందితో ఏర్పాటైన కమిటీ ఐదు సమావేశాలు జరిపింది. ఆంధ్ర, వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల పరిధిలోని ఎనిమిది మంది, ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలోని ఏడుగురు సాహిత్య, పాత్రికేయ ప్రముఖుల అభిప్రాయాలు సేకరించారు.

# అమ్మభాషలో చదువుకు ఏఐ దన్ను



ప్రతి మనిషీ అమ్మానాన్న, తోబుట్టువులూ, బంధువులూ, తోటివారితో మాట్లాడే భాషలోనే ప్రకృతినీ సమాజాన్నీ సంస్కృతినీ అర్థం చేసుకుంటాడు. మాతృభాష మనిషికి బలమైన వ్యక్తిత్వాన్ని, జీవన నైపుణ్యాలను అందిస్తుంది. ఆత్మస్థైర్యాన్ని నింపుతుంది. కానీ ఇంటి భాష, బడి బాష వేరువేరయ్యే సరికి గందరగోళం ఏర్పడుతోంది. ఫలితంగా ఏదీ అర్థంకాక, అన్నింటా వెనకబడాల్సి వస్తోంది. వ్యావహారిక భాషోద్యమ నిర్మాత గిడుగు వేంకట రామమూర్తి పుట్టినరోజును నేడు తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకొంటున్న సందర్భంగా... మానవ సంబంధాలను ఏర్పాటు చేసుకోవడానికి, సంపద సృష్టితో జీవనం సాగించడానికి మాతృభాష ముఖ్య ఉపకరణంలా పనిచేస్తుంది. మనిషికి జీవించే హక్కు పుట్టుకతో ఎలా వస్తుందో, గౌరవప్రదమైన జీవనానికి వారసత్వంగా వచ్చిన మాతృభాషలో చదువు కూడా అలాంటిదే. అంటే, ఇప్పటి ఆంగ్ల మాధ్యమంతో ఆ ప్రజాస్వామిక హక్కును కోల్పోతున్నామన్నమాటే! ఆంగ్ల మాధ్యమం పేరిట ప్రస్తుత, రాబోయే తరాలకు మాతృభాషను దూరం చేయడం వల్ల తెలుగు సమాజానికి జరిగే నష్టాల గురించి తీవ్రంగా ఆలోచించాల్సిన సమయమిది. అవసరానికి ఏ భాషనైనా ఒక విషయంగా నేర్చుకోవచ్చు. కానీ ఇంగ్లిష్ మాధ్యమ విద్య ద్వారా తెలుగు తరిగిపోతోంది. దీనివల్ల వ్యక్తికీ, సమాజానికీ జరుగుతున్న నష్టాల గురించి తెలుసుకోవాలి. యువతలో నైపుణ్యాల లేమితో ఇబ్బందిపడుతున్న పరిశ్రమల గురించీ, అక్షరాస్యతలో వెనకబాటుతనం, పెరుగుతున్న నేరప్రవృత్తుల గురించీ యోచించాలి. మాతృభాషలో చదువులు కుటుంబం, సమాజం పట్ల బాధ్యతతో కూడిన ప్రవృత్తిని పెంచేందుకు తోడ్పడతాయి. వృత్తి ఉద్యోగాల కోసం మార్కులే లక్ష్యంగా చదవడం వల్ల మనుషుల్లో విపరీత ధోరణులు పెరిగిపోతున్నాయి. చదువులు నేర ప్రవృత్తిని తగ్గించాలి కానీ, ఇప్పుడు సమాజంలో నేరాలు ఎక్కువవుతున్నాయి. దీని గురించి మనమొకసారి ఆలోచించాలి. ప్రపంచవ్యాప్తంగా జరిగిన కొన్ని పరిశోధనలు నేరుగా కాకపోయినా వివిధ విషయాల కలయికతో- ఒక కీలకాంశాన్ని పేర్కొంటున్నాయి. వలస పాలకుల భాషా మాధ్యమ చదువులు మానసిక, సాంస్కృతిక వేర్పాటు భావనను కలిగిస్తాయని, ఇది ప్రత్యేకించి యువతలో అసంతృప్తికి, విస్తృత సామాజిక అశాంతికి దోహదం చేస్తాయని గుర్తించాయి.

ఆంగ్ల మాధ్యమంపై భ్రమలు

ఆంగ్ల మాధ్యమ విద్యతోనే దేశవిదేశాల్లో ఉద్యోగాలు వస్తాయనే భ్రమ బలపడింది. కానీ, ఏటా లక్షల్లో ఉద్యోగాలు రావాల్సి ఉండగా, వేలల్లోనే లభిస్తున్నాయి. విదేశీ కొలువులైతే ఎక్కువగా అమెరికా నుంచే వస్తున్నాయి. గత రెండేళ్లుగా తరిగిపోతున్న అమెరికా ఉద్యోగావకాశాలు ఇప్పుడు కనీస స్థాయికి చేరుకున్నాయి. తరుగుతున్న విదేశీ ఉద్యోగ అవకాశాలూ, పెరుగుతున్న ఆంగ్ల మాధ్యమ చదువులూ యువతలో నిరాశలను పెంచుతున్నాయి. మాతృభాష మానవ సమాజాలకు ఆర్థిక వెన్నెముక. మన ఆర్థిక వ్యవస్థ కేవలం ఇంగ్లిష్ మీద ఆధారపడి ఉందనేది అపోహ మాత్రమే. భారతదేశ మొత్తం జీడీపీలో దాదాపు 82.73శాతం వాటా మాతృభాషల్లో జరిగే ఆర్థిక కార్యకలాపాల ద్వారానే సమకూరుతోందని అంచనా. సుమారు 17.26శాతం ఆదాయం మాత్రమే ఇంగ్లిష్ వినియోగం ఉన్న రంగాల నుంచి వస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో 84.52శాతం ఆర్థిక లావాదేవీలు మాతృభాషలోనే సాగుతున్నాయి. మాతృభాషలో విద్యనభ్యసించే దేశాలైన దక్షిణ కొరియా, జపాన్, అమెరికా, చైనా, ఇజ్రాయెల్, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, రష్యా, యూకే పేటెంట్ల సాధనలో ముందంజలో ఉన్నాయి. ఇంగ్లిష్ మీడియంపై అతిగా ఆధారపడుతున్న ఇండియా చాలా వెనకంజలో ఉంది. 2011 గణాంకాల ప్రకారం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత జాతీయ సగటుకన్నా తక్కువ. మాతృభాషలో చదువుకునే అవకాశం తగ్గడమే ఈ వెనకబాటుకు కారణం. ఇంగ్లిష్ అర్థం కాక బడిమానేసే పిల్లల సంఖ్య కూడా పెరుగుతోంది. పట్టభద్రుల్లోనూ చాలామందికి సరైన వృత్తి నైపుణ్యాలు లేవని సర్వేలు చెబుతున్నాయి. ఇదంతా ఆంగ్ల మాధ్యమంతో కలుగుతున్న సామాజిక నష్టం. పిల్లలు ఇంట్లో అమ్మానాన్నలు, కుటుంబంలోని పెద్దలూ బంధువులూ చెప్పే కథలనూ, వారి అనుభవాలనూ మాతృభాషలో వింటూ సామాజిక వ్యక్తిత్వాన్నీ నడవడికనూ ఏర్పరచుకుంటారు. ఇంటిభాష బడిభాష వేరయ్యేసరికి పాఠ్యాంశాలు నేర్చుకునేందుకు భాషతోనే కష్టాలు మొదలవుతాయి. ఇంట్లోవారితో బంధుమిత్రులతో గడగడా అమ్మభాషలో మాట్లాడే పిల్లలు, బడిలో ఇంగ్లిష్‌లో టీచరు చెప్పే పాఠాలు పూర్తిగా అర్థంకాక భయపడతారు. ప్రశ్నించడమూ మానుకుంటారు. బడిలోని ఇంగ్లిష్ ఇంట్లోవారికి తెలియకపోవడంతో పిల్లల చదువులతో వారికెలాంటి సంబంధం లేకుండా పోతోంది. చదువులపై చర్చ కూడా ఉండటం లేదు. అటు బడిభాషా రాక, ఇటు తెలుగూ అనర్గళంగా మాట్లాడలేక అయినవారితో మాట్లాడటమూ తగ్గించుకుంటారు. దాంతో కుటుంబ, సామాజిక సంబంధాల్లో క్షీణత తలెత్తుతుంది. ఇంట్లో పెద్దవాళ్లు పంచుకోవాలనుకునే కథలూ, అనుభవాలూ సాంస్కృతిక విషయాలేవీ పిల్లలకు చేరకపోతే- వారు మాతృభాషతోపాటు పుట్టిన సంస్కృతికీ, సమాజానికీ, మానవ సంబంధాలకూ దూరమవుతారు. చివరికి ఎవరి లోకంలో వారు ఉండాల్సి వస్తుంది.

సాంకేతికత సాయంతో...

ఆధునిక కృత్రిమ మేధ ఆధారిత యంత్రానువాద సాధనాల వల్ల విజ్ఞాన సముపార్జన ఇప్పుడు సులభమైంది. సమాచార లభ్యత తేలికగా మారింది. ప్రపంచంలో ఏ భాషలో ఉన్న సమాచారాన్ని అయినా మాతృభాషలోకి మార్చుకునే వెసులుబాటు వచ్చింది. కాబట్టి విజ్ఞానశాస్త్రం, సాంకేతిక విషయాలను మాతృభాషలోనే నేర్చుకోవచ్చు. అంతర్జాతీయ సమాచారాన్ని పొందవచ్చు. ఈ పరిణామం కృత్రిమ మేధా యుగంలో ఇంగ్లిష్ అనివార్యతను తగ్గించడంలో కీలకంగా మారుతోంది. కృత్రిమ మేధ ఆధారిత యంత్రానువాద వ్యవస్థలు నేడు ఏ భాష నుంచైనా మరో భాషకు తర్జుమా చేసుకునే వీలు కల్పిస్తున్నాయి. ప్రాచీన గ్రంథాల నుంచి ఆధునిక తెలుగుకూ మరే ఇతర భాషల్లోకైనా అనువదించుకోవడం సులభతరంగా మారింది. ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకుంటూ మాతృభాషలో జ్ఞానసముపార్జనకు నవతరానికి అవకాశం కల్పించాలి. అది కుటుంబాల శ్రేయస్సుకూ, దేశ భవిష్యత్తుకూ మేలు చేస్తుంది.

# జపాన్ ప్రయాణం..6వ భాగం.. కారుకురా సిటీ





నా జపాన్ ప్రయాణంలో ఈ రోజు ప్రత్యేకమైంది. ఎవరి ఆసక్తిని బట్టి వాళ్ళు ఈ రోజు గడపవచ్చు. తెల్లవారితో మా టూర్ ముగిసి భారత దేశానికి వెళ్ళిపోతాం. మా బృందంలో చాలా మంది డిస్నీసీ, డిస్నీలాండ్ కు వెళ్ళారు. స్వరూప, ప్రభ, సురేఖ టోక్యో వీధులలో తిరగాలని నిర్ణయించు కున్నారు. అందులో భాగంగా వాళ్ళు షిబుయా క్రాసింగ్ కు కూడా వెళ్ళారని తెలిసింది. టోక్యో నగరంలో ఈ చౌరస్తాలో నిముషానికి వేలాది మంది రోడ్డు దాటుతారు. నేను మరో నలుగురం కామకురా నగరానికి వెళ్ళాలని నిర్ణయించుకున్నాం. ఇది టోక్యోనుంచి ఒకరోజు ప్యాకేజీ టూర్. ఇండియన్ కరెన్సీలో ఏడువేల ఐదువందల రూపాయలు చెల్లించాలి. ఉదయం హోటల్లోనే బ్రేక్ ఫాస్ట్ చేసి, టాక్సీలో వాళ్ళు చెప్పిన దగ్గరికి వెళ్ళాం. అప్పటికే గైడ్ నీలిరంగు జెండాకర్ర పట్టుకొని మా కొరకు ఎదురు వస్తూ కనిపించాడు. మరో ఐదు, పది నిముషాలలో అందరూ అక్కడికి చేరుకున్నాక, పార్కింగ్లో ఉన్న బస్ వద్దకు తీసుకొని వెళ్ళాడు. వినయంగా నవ్వుతూ డ్రైవర్ బస్ లోకి స్వాగతించాడు. మాకు కేటా యించిన సీట్లలో అందరూ కూర్చున్న తర్వాత బస్ ఎనిమిదిన్నకు బయలు దేరింది. వివిధ దేశాలనుంచి వచ్చిన పాతిక కుంది దాకా బస్‌లో ఉన్నారు. కొన్నిసార్లు పొడుగైన అండర్ పాస్ లలోనుంచి ప్రయాణించి సుమారు గంట తర్వాత బస్ కామకురా నగరంలోని పార్కింగ్లో ఆగింది. తన పేరు లిండో అని, గత పదేళ్లుగా ఈ వృత్తిలో వున్నానని బస్ లో తననుతాను పరిచయం చేసుకున్నాడు గైడ్. దాదాపు ఒక కిలోమీటర్ నడిచి కామకురా ప్రవేశద్వారం చేరుకున్నాం. సాయంత్రశీ నాలుగున్నరకు తిరిగి ఇదే గేటు దగ్గర తనను కలుసుకోవాలని, లేదా డైరెక్ట్‌గా బస్ లోకి అయినా రావాలని, బస్ ఐదుగంటలకు బయలుదేరుతుందని చెప్పాడు. సన్నగా వర్షం పడుతోంది. గొడుగు, రెయిన్ కోటు హోటల్ గదిలోనే పెట్టి వెళ్ళాను. వర్షం పెద్దది అయితే ఎంజాయ్ చేయలేను. కొద్దిగా దిగులుగా అనిపించింది. బృందంలోని డెబ్భై నాలుగేళ్ళ కంచన్ తన దగ్గర ఉన్న గొడుగును నాకిచ్చి, తనకు తోడుగా ఉండమని అడిగింది. తాను రెయిన్ కోటు వేసుకుంది. నడక మొదలు పెట్టాం. కామకురా జపాన్ లోని కనగావా ప్రిపిక్చర్ లో ఉన్న ఒక ప్రసిద్ధ తీరప్రాంత చారిత్రక నగరం. పన్నెండో శతాబ్దంలో ఇది జపాన్ కు రాజకీయ రాజధానిగా సమురాయ్ పాలనకు కేంద్రంగా ఉండేది. ఈ కాలంలోనే క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన జీవన విధానం, సంస్కృతి జపాన్ లో బలంగా నాటుకు పోయింది. చైనా నుంచి జెన్ బౌద్ధమతం జపాన్ లోకి ప్రవేశించింది. ప్రస్తుతం ఇక్కడ అనేక బౌద్ధ ఆలయాలు, షింటో పుణ్య క్షేత్రాలు, అందమైన సముద్రతీరాలు, ఉద్యానవనాలున్నాయి. డైబుత్సులోని కోటోకు ఇన్ ఆలయంలో ఉన్న గ్రేట్ బుద్ధ విగ్రహం కామకురా నగరానికి ప్రత్యేకమైన ఆకర్షణ. క్రీ శ 1252 లో దీని నిర్మాణం జరిగింది. దీని ఎత్తు పదమూడు మీటర్లు. ఇది కంచు విగ్రహం. బరువు నూట ఇరవై ఒక్క టన్నులు. ముందుగా నేను చూసింది ఇదే. పూర్వం ఈ విగ్రహం ఒక చెక్క దేవాలయం లో ఉండేది. 1498లో వచ్చిన సునామీ వల్ల ఆలయం కొట్టుకు పోయి విగ్రహం మాత్రం ఆకాశం కింద అలాగే ఉండిపోయిందట. నేను ఇలా ముందునుంచీ బాహిర ప్రదేశంలోనే ఉందని అనుకున్నాను. అసలు విషయం తర్వాత లిండో చెప్పాడు. ఒక్కరికి ఐదువందల యెన్స్ చెల్లించి, నాలుగైదు ఎస్కలేటర్ల మీదుగా కొండపైకి చేరుకున్నాం. టైం తక్కువ ఉండడం వల్ల ఎస్కలేటర్లో వెళ్ళక తప్పలేదు. తిరిగి వచ్చేటప్పుడు మాత్రం నడకదారి లోనే దిగి వచ్చాను. పైనుంచి సముద్రం, అక్కడున్న పూలతోటలు చూస్తూ హసె -దెరా ఆలయానికి వెళ్ళాను. ఆలయ ప్రధాన ప్రవేశద్వారం వద్ద ఎర్రటి పెద్ద లాంతరు ఉంది. ఎనిమిది మూలలతో, ఆకుపచ్చని పైకప్పుతో, పైన బంగారు బంతితో వున్న అందమైన భవనం. దీనిని ఝుజూజూశీ్ఘసశీ అని పిలుస్తారు. సముద్రం పక్కన ఉన్నందువల్ల పూర్వం నావికులు,వ్యాపారులు ఇక్కడికి వచ్చి ప్రార్థన చేసే వారట. ఆ పక్కనే ఉన్న ' జిజో బొత్సు ' పిల్లలను, ప్రయాణీకులను కాపాడే దేవత అట. కళ్ళు మూసుకొని, చేతులు జోడించి, నవ్వుతున్నట్లు ఉంది. నేను అక్కడ ఫోటో తీసుకొని ముందుకు కదిలాను. కామకురాలో ఇలాంటి విగ్రహాలు సుమారు యాభై వేలదాకా ఉన్నాయని గైడ్ చెప్పాడు. అక్కడినుంచి పది నిముషాల నడక దూరంలో ఉన్న సొరంగ మార్గంలో ఒక గుహాలయం లోకి వెళ్ళాను. నేల నల్లటి గుండ్రటి రాళ్ళతో వుంటుంది. జాగ్రత్తగా వంగి లోపలికి వెళ్ళాలి. లోపల చీకటిగా, ప్రశాంతంగా ఉంటుంది. దీపాల వెలుగులో విగ్రహాలు మెరుస్తూ వింత శోభతో ఉంటాయి. మధ్యలో బెంజైటెన్ దేవత విగ్రహం ఉంది. ఆమె సంపద, సంగీతం, జ్ఞానానికి అధిదేవత అట. గుహలో దేవతకు పూజచేసి చిన్నజిజో విగ్రహం ఉంచితే తమ కోరికలు తీరుతాయని స్థానికుల నమ్మకం. చుట్టూ ఉన్న జిజో విగ్రహాలు అలా ఉంచినవే కాబోలు. తర్వాత త్సురుగవోకా హాచిమాంగు ఆలయానికి వెళ్ళాను. ఇది కామకురా లోని అతిముఖ్యమైన షింటో ఆలయం. ఇది సమురాయ్ లను కాపాడే యుద్ధదేవుడి ఆలయమట. ముందు తాడుకు వేలాడే తెల్లని కాగితాలు ఇది పవిత్ర స్థలం అనడానికి ప్రతీకలట. కామకురా క్రీ శ 1192 లో నో యోరిటోమో అనే సమురాయ్ నాయకుడు క్యోటో నగరం నుంచి రాజధానిని కామకురాకు మార్చాడు. ఆ తర్వాత ఈ ఆలయ నిర్మాణం జరిగిందట. సునామీ వల్ల ప్రాచీన ఆలయం ధ్వంసమైంది. పునర్నిర్మాణం చాలాసార్లు జరిగింది. ప్రస్తుతం ఉన్న ఆలయాన్ని పందొమ్మిదో శతాబ్దంలో నిర్మించారట. జపాన్ లోని అతిముఖ్యమైన జెన్ ఆలయాల్లో ఇది ఒకటి. జెన్ ఆర్కిటెక్చర్.. నలుపు, తెలుపు రంగులతో చెక్కగోడలు, మూడు అంతస్తుల్లో నల్లటి పై కప్పు, మూలల్లో బంగారు అలంకరణతో చాలా అందంగా ఉంది. సమురాయ్ హోజి టోకియోరి సపోర్టులో దీనిని క్రీ శ 1253 లో చైనీస్ జెన్ సన్యాసి లాంగ్జీ డావ్ లాంగ్ నిర్మించాడు. మనసు, శరీరాన్ని దృఢంగా చేసు కోవడానికి సమురాయ్ లు ఇక్కడ ధ్యానం చేసే వారట. ప్రకృతి వైపరీత్యా లలో చాలా సార్లు ధ్వంసమైనా తిరిగి అదే జెన్ శైలిలో నిర్మించారు.ఇప్పుడు ఉన్న ఆలయం 1963లో నిర్మించారట. లోపలున్న బుద్ధ విగ్రహం పదిహేడో శతాబ్దం నాటిది. చిన్న చిన్న ఆలయాలు చాలానే ఉన్నాయి. పైనుంచి లోయలోకి తొంగి చూసినప్పుడు.. భిన్న వర్ణాల పుష్పాలతో ఇంద్రధనస్సు ఆకాశంలో కాకుండా భూమి మీద ఏర్పడిందా! అనిపించింది.

# నేపాల్ జల విలయం



కనీవినీ ఎరుగని జలప్రళయంలో చిక్కుకుని నేపాల్ అతలాకుతలమైంది. వందల సంఖ్యలో మరణాలు సంభవించినట్టు వార్తలు వెలువడ్డాయి. గల్లంతైనవారి లెక్కతేలితే గానీ పూర్తి ప్రాణనష్టం అంచనా వేసే పరిస్థితి లేదు. ఇక ఆస్తినష్టమైతే అసాధారణ స్థాయిలో ఉన్నట్టు దృశ్యాలను బట్టి తెలుస్తున్నది. భోటే కోశీ నది అనూహ్యమైన రీతిలో పొంగిపొర్లడం ఈ ఉత్పాతానికి కారణమని ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. అంతర్జాతీయ పర్యాటకం గమ్యస్థానం కావడంతో మృతుల్లో, గల్లంతైన వారిలో విదేశీ పౌరులు, మరీ ముఖ్యంగా భారతీయులు భారీసంఖ్యలో ఉండటం గమనార్హం. ఓ భారీ హిమానీనదం బద్దలై అందులోని ఓ పెద్ద శకలం హఠాత్తుగా నదికి అడ్డం పడిపోయింది.ప్రపంచ పటాలు పరిశీలించండి తనతోపాటుగా ఆ శకలం మంచుముద్దలు, మట్టి, రాళ్లు తెచ్చిపోసింది. దాంతో అదొక తాత్కాలిక ఆనకట్టగా మారి నదీ గమనానికి అడ్డుపడింది. ఫలితంగా నది తన ప్రవాహ మార్గాన్ని వదిలి ఒక్కసారిగా చుట్టుపక్కల ప్రాంతాలపై విరుచుకుపడింది. హిమానీనదం శకలం వచ్చిపడిన ధాటికి ఆ ప్రాంతంలో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. ఆ కారణంగా భూకంపం వచ్చిందని అనుకున్నప్పటికీ అంతిమంగా హిమానీనదం కారణంగా ఘోరకలి సంభవించినట్టు ఇస్రో తదితర ఉపగ్రహ నిఘా సంస్థలు నిర్ధారించాయి. పర్వత శిఖరాల మీద ఉండే మంచుగడ్డలు బలహీనపడి, ఒక్కుమ్మడిగా కూలిపోతున్నాయి. ఈ భారీ మంచు, రాళ్ల ప్రవాహం కింద ఉన్న నదీ మార్గాన్ని తాత్కాలికంగా అడ్డుకుని, తర్వాత ఒక్కసారిగా తెరుచుకోవడం వల్ల ఏమాత్రం సమయం ఇవ్వకుండా వరద ముంచెత్తింది. దాంతో నదీమార్గం వెంబడి ఘోర విధ్వంసం సంభవించింది.వార్తల సబ్‌స్క్రిప్షన్ పొందండి అయితే ఇలాంటి ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి? మనం వాటిని ఎదుర్కొనేందుకు ఎంతవరకు సిద్ధంగా ఉన్నాం? అనేది ఇక్కడ అసలు ప్రశ్న. హిమాలయ ప్రాంతాల్లో భారీ ప్రాజెక్టులు, రోడ్లు, హైడ్రోపవర్ ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి పేరుతో ప్రకృతి సమతౌల్యానికి భంగం కలిగిస్తూ ముందుకు దూసుకుపోతున్న ప్రభుత్వాలు, కార్పొరేట్ సంస్థలు ఈ విపత్తులకు పరోక్షంగా కారణమవుతుండటం స్పష్టంగా కనిపిస్తున్నది. ఒకవైపు వాతావరణ మార్పులను అరికట్టడంలో ప్రపంచదేశాలు విఫలమవుతుంటే, మరోవైపు సున్నిత ప్రాంతాల్లో అడ్డూఅదుపూ లేకుండా నిర్మాణాలు చేపట్టడం ప్రమాదాన్ని మరింత పెంచుతున్నది. పర్వత శ్రేణుల్లో చోటుచేసుకున్న ఈ విపత్తు సాధారణంగా అప్పుడప్పుడు జరిగే ప్రకృతి ఉత్పాతంగా భావించడానికి వీల్లేదు. ఎందుకంటే కొండచరియలు విరిగిపడటం ఆ ప్రాంతాల్లో తరచుగా జరుగుతుంటుంది. కానీ హిమానీనదం బద్దలుకావడం అనేది ఓ అసాధారణ ఉత్పాతమే. అది మానవ కల్పితమేననే వాదనలు బలంగానే వినిపిస్తున్నాయి. వాతావరణ మార్పుల భయానక వాస్తవానికి ఘోర సాక్ష్యంగా నిలిచింది నేపాల్ జలవిలయం. హిమాలయం నదులకు అనాదిగా జీవం పోసే గ్లేసియర్‌లు లేదా హిమానీనదాలు గత కొన్ని దశాబ్దాలుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల ప్రభావితమవుతున్నాయి. ఈ విధమైన భౌగోళిక ఘటనలను 'హిమానీనద విస్ఫోటం'గా పిలుస్తున్నారు. ఇటీవలి కాలంలో ఇలాంటి ఘటనలు పెరుగుతున్నాయి అనేది శాస్త్రవేత్తల హెచ్చరిక. అలా బద్దలైనప్పుడు వాటిలోని మంచు అతి వేగంగా కరుగుతుంది. మరోవైపు అడవుల నరికివేత, జనావాసాల విస్తరణ యథేచ్ఛగా జరిగిపోతున్నది. ఇవన్నీ వెరసి హిమానీనదాల స్థిరత్వాన్ని దెబ్బతీసి ఘోరకలి సృష్టిస్తున్నాయి. ఒక గ్లేసియర్ అకస్మాత్తుగా బద్దలైపోవడం అనేది పైకి సహజమైన ఘటనగా కనిపించినా, దాని వెనుకనున్న మానవ విధ్వంసాన్ని విస్మరిస్తే మరిన్ని ఉత్పాతాలకు తెరతీసినట్టే అవుతుంది

## పవర్‌గూడలో ఓటర్ల ప్రత్యేక సవరణ

### గ్రామసభ విజయవంతం



జైనూర్ **వాస్తవ గమ్యం, ఆగష్టు 29:** జైనూర్ మండలంలోని పవర్‌గూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తొడసం రాజేందర్ అధ్యక్షతన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ గ్రామసభ విజయవంతంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సభలో ఓటరు జాబితా పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, తప్పుల సవరణ తదితర అంశాలపై గ్రామస్తులకు సమగ్ర అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, 18 ఏళ్లు నిండిన ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల తహసీల్దార్ ఆడ బిర్సేవ్, ఏఈఆర్వో సందీప్, ఆర్ఐ మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్, సూపర్వైజర్ కోటేశ్వర్, బీఎల్వో అడ్డె రంజన, పోలీస్ అధికారి వీరయ్యతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మందమర్రిలో విద్యార్థులకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ బుక్స్ పంపిణీ




మందమర్రి **వాస్తవ గమ్యం, ఆగష్టు 29:** ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మందమర్రి కళ్యాణి కని పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత శ్రీలత సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తులో పరీక్షలు ఎంతో కీలకమని, వారు మంచి ఫలితాలు సాధించేందుకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తమ వంతు సహాయంగా పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహకరించేందుకు ఆసక్తి ఉన్న దాతలు, సేవాభిమానులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీని సంప్రదించాలని కోరారు. దాతల సహకారాన్ని అవసరమైన వారికి చేరేలా సద్వినియోగం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నందిపాటి రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్, ఎండి జావిద్ పాషా, అన్వేష్, సూర్య, ఇమామ్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి.



కొత్తపల్లి, భీమారం, **వాస్తవ గమ్యం, ఆగష్టు 29:** భీమారం మండలం కొత్తపల్లి గ్రామంలో జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని సర్పంచ్ దుర్గం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజమౌళి మాట్లాడుతూ నీటి వనరులను వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించాడు, గ్రామ నీటి వ్యవస్థను ప్రతి ఒక్కరూ తమదిగా భావించి జాగ్రత్తగా వాడుకోవాలని తెలిపాడు. నీటి వ్యవస్థ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు నీటి వనరులను రాబోయే తరాలకు అందించే బాధ్యత గ్రామ ప్రజలందరికీ తెలిపారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాలలో మొక్కలను నాటారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గం జనార్ధన్, పంచాయతీ కార్యదర్శి వసుంధర, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో సిక్కులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి.

### తెలంగాణ రాష్ట్ర సిక్కుల ప్రధాన కార్యదర్శి సర్దార్ రంజిత్ సింగ్ వినతి.



వాస్తవ గమ్యం లక్షెట్టిపేట ఆగస్టు 29.కాంగ్రెస్ పార్టీలో సిక్కులకు సముచిత ప్రాధాన్యత కల్పించడంతో పాటు, సంక్షేమ పథకాల్లో తగిన భాగస్వామ్యం కల్పించాలని లక్షెట్టిపేట పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సిక్కుల ప్రధాన కార్యదర్శి సర్దార్ రంజిత్ సింగ్ కోరారు. శనివారం హైదరాబాదులోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏఐసీసీ పరిపాలనా ఇన్‌ఛార్జ్, కాంగ్రెస్ అధ్యక్షుల కార్యాలయ సమన్వయకర్త, సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితులు శ్రీ గుర్‌దీప్ సింగ్ సప్పల్ గారి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సిక్కు వర్గాలు ఎదుర్కొంటున్న వివిధ అంశాలను నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. కాంగ్రెస్ పార్టీలో సిక్కులకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేసేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిక్కుల అభ్యర్థనపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించినట్లు సర్దార్ రంజిత్ సింగ్ తెలిపారు.

## కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థి మండలి పదవీ స్వీకారం




మంచిర్యాల, ఆగస్టు 29:మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ గుడిపేటలో కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన విద్యార్థి మండలి పదవీ స్వీకారోత్సవానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన విద్యార్థి మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుత ఆలోచనా విధానం, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సమస్యలను తెలుసుకుని, అభివృద్ధిలో భాగస్వాములై తోటి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మేయర్ ధర్ని మధుకర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత బియ్యం పంపిణీ గడువును మరో వారం రోజులు పొడిగించాలి.

### జిల్లా కలెక్టర్ కి బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర గౌడ్ విజ్ఞప్తి



మంచిర్యాల, వాస్తవ గమ్యం,ఆగస్టు 29 ఉచిత రేషన్ బియ్యం పంపిణీ గడువును మరో వారం రోజులు పొడిగించాలని మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన ఉచిత బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఉచిత బియ్యం పంపిణీకి సంబంధించిన గడువు మరో రెండు రోజుల్లో ముగియనున్నప్పటికీ, మంచిర్యాల జిల్లాలో ఇంకా అనేక మంది లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు అని అన్నాడు. అదేవిధంగా జిల్లాలోని అనేక రేషన్ దుకాణాల వద్ద ఉచిత బియ్యం నిల్వలు ఇంకా పెద్ద మొత్తంలో ఉన్నట్లు దృష్టికి వచ్చింది. ప్రజలకు అందాల్సిన బియ్యం రేషన్ దుకాణాల్లోనే మిగిలిపోకుండా, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఉచిత బియ్యం పంపిణీ గడువును మరో వారం రోజుల పాటు పొడిగించాలని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా తరఫున కోరుతున్నామని తెలిపారు.

## ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వెంటిలేటర్ అంబులెన్స్ సేవలు ప్రారంభం..



లక్షట్ పేట. **వాస్తవ గమ్యం, ఆగష్టు 29:** లక్షెట్టిపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వెంటిలేటర్ అంబులెన్స్ సేవలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ గారుతో కలిసి మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారు ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను మెరుగైన వైద్యం అందించే ఆసుపత్రికి సురక్షితంగా తరలించేందుకు ఈ వెంటిలేటర్ అంబులెన్స్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.. పేద, సామాన్య ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ప్రజల ఆరోగ్య భద్రతకు మరింత భరోసా కల్పిస్తుందని తెలిపారు.. అనంతరం హాస్పిటల్ ను సందర్శించి, వైద్యులతో మాట్లాడి పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ప్రతిమ ఇన్స్టిట్యూట్ జజూూ రామచంద్రావు గారు, ప్రతిమ హాస్పిటల్ క్రిటికల్ కేర్ డాక్టర్ ప్రవీణ్ గారు, లక్షెట్టిపేట్ ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్, డాక్టర్ శ్రీనివాస్ గారు, లక్షెట్టిపేట్ మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ , మంచిర్యాల జిల్లా =ూా మెంబర్ అంకతి శ్రీనివాస్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి-నర్సయ్య, వైస్ చైర్మన్ మోత్కూరు రాజేశ్వరి - వెంకట స్వామి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, లక్షెట్టిపేట్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, మండల అధ్యక్షులు, సర్పంచ్ నలిమెల రాజు, సింగిల్ విండో చైర్మన్లు నాగభూషణం, ముత్యాల శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, జిల్లా నాయకులు పూర్ణచంద్రరావు, కార్పొరేటర్లు , కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల విక్రయదారులపై ఉక్కుపాదం

### చెన్నూరు పట్టణ సీఐ బన్సిలాల్ హెచ్చరిక



చెన్నూరు **వాస్తవ గమ్యం, ఆగష్టు 29:** చెన్నూరు పట్టణ పరిధిలో డ్రగ్స్, గంజాయి మహమ్మారిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా చెన్నూరు పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. చెన్నూరు పట్టణ సీఐ బన్సిలాల్ నేతృత్వంలో జిల్లా డాగ్ స్క్వాడ్ పోలీస్ సిబ్బంది నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్' సహాయంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా హోటళ్లు, కిరాణా షాపులు, మెడికల్ షాపులతో పాటు పలు పాఠశాలల ప్రాంగణాలను డాగ్ స్క్వాడ్ తో తనిఖీ చేశారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు ఎక్కడైనా జరుగుతున్నాయా అనే కోణంలో నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ బన్సిలాల్ మాట్లాడుతూ యువత, విద్యార్థుల భవిష్యత్తును పాడుచేస్తున్న గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల విక్రయదారులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది. చెన్నూరు ఎస్ ఐ శ్యామ్ పటేల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## పనులలో పురోగతి సాధించాలి

### అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య



జైపూర్,**వాస్తవ గమ్యం, ఆగష్టు 29:** జైపూర్ మండలంలోని కుందారం గ్రామ పంచాయితీని శనివారం అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య సందర్శించారు. జలసిరి పనుల్లో భాగంగా చేపడుతున్న ఫార్మ్ పాండ్ పనులను పరిశీలించి,పనుల నాణ్యత,తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పనుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం గ్రామ పంచాయితీకి సంబంధించిన రిజిస్టర్లు,రికార్డులను పరిశీలించడంతో పాటు ఎస్ ఐ ఆర్ ఓటర్ లిస్ట్ పబ్లికేషన్,నమోదు ప్రక్రియను పరిశీలించారు.ఓటర్ లిస్ట్ లో నమోదు కాని వారు సంబంధిత బిఎల్ఓ లను సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.పారిశుధ్య కార్యక్రమాలు,డంపింగ్ యార్డ్ నిర్వహణ,సేంద్రియ ఎరువుల తయారీ,త్రాగునీటి వ్యవస్థ తదితర అంశాల గురించి క్షుణ్ణంగా పరిశీలించి సూచనలు తెలిపారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేసి బిల్లులు మంజూరు చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.తరువాత గ్రామపంచాయతీ రికార్డులన్నింటిని తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ తో పాటు ఎంపీడీఓ శ్రీపతి బాపురావు,సర్పంచ్,ఏపీవపంచాయితీ సెక్రటరీ,టిఏ,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ



జైపూర్,ఆగస్టు 29,వాస్తవ గమ్యం: తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసీ) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు టీజీఈజేఏసీ మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని వివిధ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు శనివారం ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ విధులకు హాజరు కావడం జరిగింది.కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలని,51 శాతం ఫిట్మెంట్ తో రెండవ వేతన సవరణ ( పిఆర్సి ) వెంటనే అమలు చేయాలని,6 పెండింగ్ డిఎ లను ప్రకటించాలని,సమర్థవంతమైన ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని,రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలన్నింటిని చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆళ్ల రాజేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు ఎం.రమణారెడ్డి,కవిత,కె.శంకర్,శ్యాంసుందర్,కె.శ్రీధర్ స్వామి,జె.ప్రమీల,ఓ.రాజేశ్వరి,రజిత,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెన్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు.



చెన్నూర్, వాస్తవ గమ్యం ఆగస్టు 29. చెన్నూర్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీడా జ్యోతి వెలిగించి ర్యాలీ నిర్వహించిన క్రీడాకారులు. హై స్కూల్ గ్రౌండ్ నుంచి విద్యార్థిని విద్యార్థులు అంబేద్కర్ చౌక్ వరకు నిర్వహించిన ర్యాలిలో పాల్గోని క్రీడాస్ఫూర్తిని తెలిపారు. అనంతరం కరాటే విభాగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దిన కరాటే గురువు అట్టెం మదునయ్య కు ఘన సన్మానం చెసారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, క్రీడాకారులు, ప్రజలు అందరు పాల్గోని విజయవంతం చేసారు.

## ఆదివారం విద్యుత్ అంతరాయం




జైపూర్,ఆగస్టు 29,వాస్తవ గమ్యం : జైపూర్ మండలం పరిధిలోగల గ్రామాలలో ఆదివారం విద్యుత్ అంతరాయం కలగనుంది.33కెవి కుందారం ఫీడర్ అత్యవసర మరమ్మత్తు పనులు చేయవలసి ఉన్న కారణంగా జైపూర్ మండలం పరిధిలోగల జైపూర్,ఇందారం,కుందారం,పౌనూర్ నాలుగు సబ్ స్టేషన్లకు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు తరచు విద్యుత్ అంతరాయం కలుగుతుందని,వినియోగదారులు సహకరించగలరని జైపూర్ ఏఈ కోరారు.

## బెల్లంపల్లిటీ.జీ.ఎస్.డబ్ల్యూ.ఆర్.జసీ సీఓఈ బాలుర పాఠశాలలో 'మైండ్‌స్పార్క్ శిక్షణ




బెల్లంపల్లి, **వాస్తవ గమ్యం, ఆగష్టు 29:** బెల్లంపల్లి విద్యార్థుల వ్యక్తిగత అభ్యసనా స్థాయిని గుర్తించి, వారి సామర్థ్యానికి అనుగుణంగా సాంకేతికత ఆధారిత విద్యను అందించడంలో 'మైండ్‌స్పార్క్' కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని మైండ్‌స్పార్క్ ప్రతినిధులు పేర్కొన్నారు. బెల్లంపల్లిలోని టీ.జీ.ఎస్.డబ్ల్యూ.ఆర్.జే.సీ సీఓఈ బాలుర పాఠశాలలో జోన్-1 పరిధిలోని ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్లకు మైండ్‌స్పార్క్ అమలుపై ఒకరోజు శిక్షణా వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మైండ్‌స్పార్క్ ద్వారా విద్యార్థులు తమ అభ్యసనా స్థాయికి అనుగుణంగా సొంత వేగంతో నేర్చుకునే అవకాశం ఉంటుందని నిర్వాహకులు వివరించారు. విద్యార్థులకు ఏ అంశాల్లో అవగాహన లోపించిందో గుర్తించి, వాటిపై అదనపు అభ్యాసం అందించేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. మైండ్‌స్పార్క్‌లో అభ్యాస పురోగతిని పర్యవేక్షించి, ఉపాధ్యాయులకు విద్యార్థుల పనితీరుపై నివేదికలు అందించే విధానం కూడా ఉంది. ప్రస్తుతం గణితం, ఆంగ్లం, తెలుగు వంటి సబ్జెక్టులతో పాటు విద్యార్థుల్లో భవిష్యత్ నైపుణ్యాలను పెంపొందించే దిశగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎ ఐ), డిజిటల్ లిటరసీ, కంప్యూటేషనల్ థింకింగ్ వంటి అంశాలపై కూడా కార్యక్రమాలు అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. పాఠశాలల టైమ్‌టేబుల్‌కు అనుగుణంగా కంప్యూటర్ ల్యాబ్‌లలో విద్యార్థులు క్రమం తప్పకుండా మైండ్‌స్పార్క్‌ను వినియోగించేలా ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా డీసీఓ రమా కళ్యాణి మైండ్‌స్పార్క్ కార్యక్రమంపై సానుకూల స్పందన వ్యక్తం చేశారు. విద్యార్థుల వ్యక్తిగత అభ్యసనా స్థాయిని పరిగణనలోకి తీసుకుని బోధనఅభ్యసన ప్రక్రియను మెరుగుపరచడానికి ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. వర్క్‌షాప్‌కు జోన్-1 పరిధిలోని 25 మంది ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్లు హాజరై 100 శాతం హాజరు నమోదు చేశారు. కార్యక్రమంలో మైండ్‌స్పార్క్ స్టేట్ అసోసియేట్ మేనేజర్ శివప్రసాద్, ప్రాజెక్ట్ లీడ్ మల్లికార్జున, జోన్-1 జోనల్ మేనేజర్ ఎం. భీంరావు, జోన్-5 జోనల్ మేనేజర్ పోలేపల్లి రమేష్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు రేవతి, డి. సంజీవ్, పాఠశాల ప్రిన్సిపాల్, ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు. అనంతరం జోన్-1 పరిధిలోని పాఠశాలల వారీగా మైండ్‌స్పార్క్ అమలు పరిస్థితి, విద్యార్థుల ప్రగతి తదితర అంశాలతో కూడిన నివేదికను డీసీఓ రమా కళ్యాణికి సమర్పించారు.

## స్వర్గీయ కోట్నక భీం రావు ఘన నివాళులు



ఆసిఫాబాద్ **వాస్తవ గమ్యం, ఆగష్టు 29:** గిరిజన ముద్దుబిడ్డ, ఆదివాసీ తొలి పట్టభద్రుడు, మాజీ గిరిజన శాఖ మంత్రి వర్యులు, తన తండ్రి అయిన స్వర్గీయ శ్రీ కోట్నక భీం రావు గారి 24 వ వర్ధంతి సందర్భంగా ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మీ గారు శనివారం ఆసిఫాబాద్ లోని కోట్నక భీం రావు చిల్డ్రన్ పార్క్ లో ఘన నివాళులు అర్పించారు. తండ్రి విగ్రహానికి పూలమాల వేసి, భావోద్వేగంతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "నాన్నగారు చూపిన బాటలోనే నడుస్తూ, ఆదివాసీల అభివృద్ధి కోసం కృషి చేస్తాను. ఆయన ఆశయ సాధనే నా లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు , ఆదివాసీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆమర్‌గొండలో రీ-సర్వే పనులు పరిశీలించిన కలెక్టర్ హరిత



ఆసిఫాబాద్**వాస్తవ గమ్యం, ఆగష్టు 29:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం అమర్‌గొండ గ్రామంలో జరుగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ కే హరిత శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యవసాయ భూముల గ్రౌండ్ ట్రూతింగ్ పనులు, గ్రామ పొలిమేర సరిహద్దులు, ఆవాస ప్రాంతాల సరిహద్దులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన భూములను తనిఖీ చేసి, సర్వే పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సర్వేలో వినియోగిస్తున్న జీఎన్ఎస్ఎస్ రోవర్ పరికరాలు, కంట్రోల్ పాయింట్ల పనితీరును పరిశీలించి, సాంకేతిక పరికరాల వినియోగం, ఖచ్చితత్వంపై సర్వే సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నారు. గ్రామ మొత్తం విస్తీర్ణం, ప్రభుత్వ భూముల పరిమాణం, సర్వే నంబర్లు, రీ-సర్వేలో ఎదురవుతున్న సమస్యలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం స్థానిక రైతులు, గ్రామస్థులతో మాట్లాడి రీ-సర్వేపై వారి అభిప్రాయాలు, వినతులు, అభ్యంతరాలను స్వీకరించారు. రీ-సర్వేలో భూ సరిహద్దుల ఖచ్చిత నిర్ధారణ, రికార్డుల సమగ్ర పరిశీలన, రైతుల భాగస్వామ్యం కీలకమని కలెక్టర్ తెలిపారు. పొరపాట్లకు తావు లేకుండా, నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు వినయ్ కుమార్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే రామేశ్వర్, మండల సర్వేయర్ ధన్‌రాజ్, రెవెన్యూ, సర్వే శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో ఆన్‌లైన్ మట్కా నిర్వహిస్తున్న ఇద్దరి అరెస్ట్

### రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం



ఆసిఫాబాద్ **వాస్తవ గమ్యం, ఆగష్టు 29:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆన్‌లైన్ మట్కా ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దాడానగర్‌కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పల్లెపు రాము (21), పెయింటింగ్ పనివాడు శిలుముల అభిషేక్ (22)లను ఎస్టీ హాస్టల్, జనని హాస్పిటల్ ఎదురుగా పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. వారి మొబైల్ ఫోన్లను పరిశీలించగా ఆన్‌లైన్ మట్కాకు సంబంధించిన సమాచారం, కార్యకలాపాలు ఉన్నట్లు గుర్తించి, ఫోన్లను స్వాధీనం చేసుకుని కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆన్‌లైన్ మట్కా, బెట్టింగ్ తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కాగజ్‌నగర్ టౌన్ పోలీసులు తెలిపారు.


## కాగజ్‌నగర్‌లో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా

### 4.5 క్వింటాళ్ల స్వాధీనం



ఆసిఫాబాద్ **వాస్తవ గమ్యం, ఆగష్టు 29:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణ పరిధిలో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించి మహారాష్ట్రలో విక్రయించేందుకు ప్రయత్నించిన ముగ్గురిని కాగజ్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. లారీ చౌక్ వద్ద తనిఖీల్లో మొత్తం 4.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంతో పాటు ఒక ఆటో, రెండు స్కూటీలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో స్టేషన్ రోడ్డు తైబా నగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ ఎండీ జులాయిద్ (20) వద్ద 2.5 క్వింటాళ్లు, గాంధీ చౌక్‌కు చెందిన కిరాణా వ్యాపారి పప్పుల కిరణ్ కుమార్ (39) వద్ద ఒక క్వింటాల్, సుభాష్‌నగర్ కాలనీకి చెందిన కిరాణా షాప్ వర్కర్ ఎస్కే జమీర్ (28) వద్ద ఒక క్వింటాల్ బియ్యం లభించాయి. ఈ బియ్యాన్ని మహారాష్ట్రకు తరలించి విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ముగ్గురిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగుతోంది. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు, నిల్వ, రవాణా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అక్రమ రవాణా, విక్రయాలపై సమాచారం ఉన్నవారు పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## ఒక్క రీల్ చేసి లక్ష తీసుకోండి సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు ప్రభుత్వం బంపర్ ఆఫర్!




సోషల్ మీడియా క్రియేటర్లకు బీహార్ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వీడియోలు రూపొందిస్తే వ్యూస్ ఆధారంగా డబ్బులు చెల్లించనుంది. లక్ష వ్యూస్‌కు రూ.10 వేలు, గరిష్ఠంగా ఒక్క వీడియోకు రూ.1 లక్ష వరకు పొందే అవకాశం ఉంది. 30 రోజుల తర్వాత వ్యూస్‌ను లెక్కించి, నిబంధనల ప్రకారం చెల్లింపులు చేస్తారు. సోషల్ మీడియా ఇప్పుడు కేవలం వినోదానికే పరిమితం కాలేదు. వ్యాపారాలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు కూడా ప్రజలకు చేరువయ్యేందుకు యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి డిజిటల్ వేదికలను విస్తృతంగా ఉపయోగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్ ప్రభుత్వం సోషల్ మీడియా క్రియేటర్లకు భారీ ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులపై వీడియోలు రూపొందించి మంచి వ్యూస్ సాధించే ఎంపికైన క్రియేటర్లకు డబ్బులు చెల్లించేందుకు నిర్ణయించింది.

**లక్ష వ్యూస్‌కు రూ.10 వేలు**

కొత్త నిబంధనల ప్రకారం అర్హత కలిగిన క్రియేటర్ రూపొందించిన ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వీడియోకు లక్ష వ్యూస్ వస్తే గరిష్ఠంగా రూ.10 వేలు చెల్లించే అవకాశం ఉంది. అదే వీడియో 10 లక్షల వ్యూస్ సాధిస్తే రూ.1 లక్ష వరకు పొందవచ్చు. అయితే 10 లక్షలకు మించి వ్యూస్ వచ్చినా ఒక్క వీడియోకు చెల్లించే మొత్తం గరిష్ఠంగా రూ.1 లక్ష మాత్రమే చెల్లిస్తారు.

**30 రోజుల తర్వాత వ్యూస్ లెక్కింపు**

అయితే వీడియో వైరల్ అయినంత మాత్రాన వెంటనే డబ్బులు రావు. నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉండే కంటెంట్‌కే ఈ ప్రోత్సాహకం వర్తిస్తుంది. వీడియోకు వచ్చిన వ్యూస్‌ను నిర్ణీత వ్యవధి తర్వాత పరిశీలించి, ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా చెల్లింపు చేస్తారు. కంటెంట్ నాణ్యత, ప్లాట్‌ఫామ్, వ్యూస్ ధ్రువీకరణ వంటి అంశాలు కూడా పరిగణనలోకి తీసుకోనున్నారు.

**ప్రతి క్రియేటర్‌కు అవకాశం ఉందా?**

ఇక్కడ మరో ముఖ్యమైన నిబంధన ఉంది. ప్రతి సోషల్ మీడియా ఖాతాకు ఈ డబ్బులు లభించవు. వ్యక్తిగత క్రియేటర్లు, రిజిస్టర్డ్ కంపెనీలు ముందుగా బీహార్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎంప్యానెల్ కావాల్సి ఉంటుంది. ప్రభుత్వ అనుమతి లేదా ఎంప్యానెల్‌మెంట్ లేకుండా రూపొందించిన వీడియోలకు ఈ చెల్లింపు వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**ఫాలోవర్లపైనా నిఘా**

2026లో మార్పులు చేసింది. ఎంప్యానెల్ అయిన క్రియేటర్ల సోషల్ మీడియా హ్యాండిల్స్, పేజీలు, ఛానళ్లలో ఉన్న ఫాలోవర్ల సంఖ్యను ఎప్పటికప్పుడు తనిఖీ చేసే విధానాన్ని కూడా తీసుకొచ్చింది. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడమే ఈ మార్పుల ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది.

## యూపీఐ పేమెంట్స్‌కు ఛార్జీలు విధింపు గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది ఇకపై రుసుం కట్టాల్సిందేనా..?




యూపీఐ లావాదేవీలకు ఛార్జీలు విధింపునకు లైన్ క్లియర్ అయింది. ఈ మేరకు దీనికి సంబంధించిన చట్ట సవరణ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తటిలిపారు. దీంతో త్వరలోనే చార్జీలను విధించే అవకాశముంది. ఈ మేరకు ఎన్‌పీసీఐ సిద్ధమవుతోంది. వీటి వివరాలు చూస్తే.. యూపీఐ లావాదేవీలకు చార్జీలు విధింపునకు రంగం సిద్దమైంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో చేసిన చట్ట సవరణ బిల్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. పన్నులు, ఇతర చట్టాల (సవరణ) చట్టం, 2026, చెల్లింపులు, పరిష్కార వ్యవస్థల చట్టం 2007 సవరణలకు సంబంధించిన చట్టాన్ని ద్రౌపది ముర్ము ఆమోదించారు. పార్లమెంట్ ఆగస్ట్ 10న ఈ రెండు బిల్లులను ఆమోదించింది. ఈ చట్టాల్లో చేసిన మార్పులతో యూపీఐ లావాదేవీలకు ఛార్జీలు విధింపునుకు మార్గం సుగమమైంది. దీని వల్ల ఛార్జీల విధింపు చట్టబద్దంగా మారింది. ఈ సవరణల వల్ల సామాన్య వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, యూపీఐ లావాదేవీలు ఎప్పటిలాగే ఉచితంగా చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.


**సాధారణ ప్రజలకు ఉచితమే..**

కానీ వినియోగదారులు యూపీఐ ట్రాన్సక్షన్లకు ఏమైనా చెల్లించాల్సి ఉంటుందా? అనే దానిపై స్పష్టత లేదు. దీంతో తమపై ఏమైనా ఛార్జీలు పడతాయనే దాని దానిపై యూపీఐ వినియోగదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. తాజాగా చేసి చట్ట సవరణతో డిజిటల్ ట్రాన్సాక్షన్లకు ఎండీఆర్ చార్జీలు విధించవచ్చు. డిజిటల్ చెల్లింపులకు రుసుంలు వసూలు చేయడాన్ని ఎండీఆర్ అని పిలుస్తారు. వ్యాపారులు లేదా సంస్థలు బ్యాంకులకు దీనిని చెల్లిస్తాయి. ప్రస్తుత విధానంలో యూపీఐ, రూపే డెబిట్ కార్డు ద్వారా చేసే ట్రాన్సాక్షన్లకు బ్యాంకులు, సర్వీస్ ప్రొవైడర్లు వినియోగదారుల నుంచి ఛార్జీలు వసూలు చేయడం లేదు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో పాటు యూపీఐ సేవా కార్యకలాపాల కమిటీ ఎండీఆర ఛార్జీల విషయంలో నిర్ణయం తీసుకుంటుంది.

**నగదు లావాదేవీలు పెరుగుతాయా..?**

అయితే ప్రస్తుతం కేవలం పెద్ద వ్యాపారులు చేసే లావాదేవీలకు మాత్రమే ఎండీఆర్ ఛార్జీలు విధిస్తారని కేంద్రం చెబుతోంది. సాధారణ వినియోగదారుల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయమని స్పషటం చేసింది. ఎప్పటిలాగే చెల్లింపులు ఉచితంగా ఉంటాయని తెలిపింది. కానీ పెద్ద వ్యాపారస్తులకు ఛార్జీలు విధించడం వల్ల ఆ భారాన్ని వినియోగదారులపై వ్యాపారులు మోపే అవకాశముంది. దీని వల్ల సామాన్యులకు కూడా ప్రభావితం అవుతారు. ఇది అధిక ద్రవ్యోల్బణానికి దారితీసి ప్రజలను తిరిగి నగదు లావాదేవీల వైపు మళ్లే చేయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. యూపీఐ లావాదేవీలకు ఛార్జీలు విధించడం వల్ల నగదు లావాదేవీలు పెరుగుతాయని అంటున్నారు.

## కేవలం రూ.3250 చెల్లిస్తే చాలు.. రూ.20 లక్షల లోన్ నిజంగానే వస్తుందా..?



పీఎం ముద్రా యోజన పథకం గురించి అందరికీ తెలిసిందే. వ్యాపారం స్టార్ట్ చేయాలనుకునే మహిళలకు ఈ పథకం ద్వారా పూచీకత్తు లేని రుణాలను కేంద్రం అందిస్తోంది. బ్యాంకుల ద్వారా వీటిని మంజూరు చేస్తోంది. అయితే సోషల్ మీడియాలో ఈ పథకానికి సంబంధించి ఓ వార్త వైరల్ అవుతోంది. మహిళలకు ఆర్దికంగా తోడ్పాటు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ముద్రా యోజన పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం ద్వారా వ్యాపారం స్టార్ట్ చేయాలనుకున్నా లేదా ఇప్పటికే ఉన్న వ్యాపారాన్ని విస్తరించాలనుకున్నా మహిళలు కేంద్ర ప్రభుత్వం ద్వారా బ్యాంక్ రుణం పొందవచ్చు. ఎలాంటి ఆస్తులు తాకట్టు పెట్టుకుండా ఈ రుణాన్ని తీసుకోవచ్చు. అంతేకాకుండా వడ్డీ రేటు కూడా చాలా తక్కువగా ఉంటుంది. అయితే తాజాగా ముద్రా లోన్‌కు సంబంధించి ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అదేంటంటే..? రూ.3250 చెల్లిస్తే రూ.20 లక్షల రుణం మంజూరు అవుతుందంటూ నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీనిపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ప్రధానమంత్రి ముద్రా యోజనలో లబ్ది పొందేందుకు రూ.3250 రుసుం చెల్లిస్తే.. రూ.20 లక్షల లోన్ వస్తుందంటూ సోషల్ మీడియాలో ప్రచారం నడుస్తోంది. అలాగే లోన్ అప్రూవల్ లెటర్స్ వచ్చినట్లు కొన్ని లెటర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో కేంద్రం వీటిపై స్పందించింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఫ్యాక్ట్ చెక్ విభాగమైన పీఐబీ ఫ్యాక్ట్ చెక్ క్లారిటీ ఇచ్చింది. ఇదంతా అవాస్తవమని, ప్రజలు నమ్మవద్దని సూచించింది. ఇలాంటి ఫేక్ లెటర్స్‌ను నమ్మి మోసపోవద్దని సూచించింది. కొంతమంది ఇది నిజమేనని నమ్మి డబ్బులు కడుతున్నారని, అలా చెల్లించి మోసానికి గురి కావొద్దని సూచించింది. కేంద్ర ప్రభుత్వం ముద్రా లోన్ మంజూరు చేసేందుకు ఎలాంటి ఛార్జీలు తీసుకోవడం లేదని స్పష్టం చేసింది. "ముద్రా లోన్ కావాలనుకుంటే రూ.3250 అగ్రిమెంట్ ఛార్జీ చెల్లిస్తే.. రూ.20 లక్షల లోన్ మంజూరు అవుతుంది. ఆధార్, పాన్ ఆధారంగా ఆమోదం పొందింది. దీనికి సంబంధించిన వివరాలు లేఖలో ఉన్నాయి. 12 ఏళ్ల పాటు నెలకు రూ.15,634 ఈఎంఐ చెల్లిస్తే 30 శాతం సబ్సిడీ వస్తుంది" అంటూ నెట్టింట ఒక అగ్రిమెంట్ కాపీ వైరల్ అవుతుంది. అయితే ఈ లెటర్లు మొత్తం బోగస్ అని పీఐబీ తెలిపింది. ముద్ర యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం నేరుగా ఏ చిరు వ్యాపారికి లోన్ ఇవ్వదని తెలిపింది. బ్యాంకులు మాత్రమే అర్హులైనవారికి రుణాలు మంజూరు చేస్తాయని తెలిపింది. ముద్రా లోన్ కోసం ముందుగా ఎలాంటి ప్రాసెసింగ్ ఛార్జీలు, అగ్రిమెంట్ ఛార్జీలు వసూలు చేయదని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం స్పందించి ఏమైనా మెస్సేజ్‌లు అనుమానాస్పదంగా ఉంటే factcheck@pib.gov.in మెయిల్ ఐడీకి ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. అధికారిక సమాచారం కోసం Mudra.org.in పోర్టల్ సందర్శించాలని పేర్కొంది.

# బట్టల ఎడారి గుట్టలుగా లేటెస్ట్ ఫ్యాషన్ దుస్తులు! ఫ్రీగా తెచ్చుకోవచ్చు ఎక్కడంటే?




ఎడారి ఫాస్ట్ ఫ్యాషన్ వ్యర్థాలకు డంపింగ్ గ్రౌండ్‌గా మారుతోంది. ప్రపంచం నలుమూలల నుంచి దిగుమతయ్యే చౌక, అమ్ముడుపోని దుస్తుల్లో భారీ భాగం ఇక్కడ పడేస్తున్నారు. సింథటిక్ బట్టలు త్వరగా కుళ్లకపోవడంతో నేల, గాలి కాలుష్యానికి కారణమవుతున్నాయి. ఈ సమస్యకు రీయూజ్, రిపేర్, రీసైక్లింగ్, సర్క్యులర్ ఫ్యాషన్ విధానాలను నిపుణులు సూచిస్తున్నారు. ప్రపంచంలో ఫ్యాషన్, ట్రెండ్ ఎలా మారుతుందో దాని కంటే వేగంగా బట్టల ఉత్పత్తి పెరుగుతోంది. కొత్త డిజైన్లు, తక్కువ ధరలు, తరచూ మారే ట్రెండ్లతో ఫాస్ట్ ఫ్యాషన్ మార్కెట్ విస్తరిస్తుండగా.. దాని మరోవైపు మాత్రం భారీ పర్యావరణ సమస్య ఏర్పడుతోంది. చిలీలోని ప్రపంచంలోనే అత్యంత పొడి ప్రాంతాల్లో ఒకటైన అటకామా ఎడారి ఇప్పుడు ఉపయోగించని, అమ్ముడుపోని దుస్తుల భారీ డంపింగ్ గ్రౌండ్‌గా మారింది. దీన్ని ఒక ఎడారి అనేకంటే బట్టల ఎడారి అనడం ఉత్తమం. ఎందుకంటే అక్కడ డంప్ చేసిన దుస్తులు గుంటలు కొండలను మించిపోతున్నాయి.

**ఏటా కోట్ల టన్నుల టెక్స్‌టైల్ వ్యర్థాలు**

ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (ఖచీజ్రూ) ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 9.2 కోట్ల టన్నుల టెక్స్‌టైల్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రతి సెకనుకు ఒక చెత్త ట్రక్కులో ఉండేంత దుస్తులను ల్యాండ్‌ఫిల్ చేయడం లేదా కాల్చేయడం జరుగుతోందని ఖచీజ్రూ పేర్కొంది. అంతేకాదు, 2000 నుంచి 2015 మధ్య ప్రపంచ దుస్తుల ఉత్పత్తి దాదాపు రెట్టింపు కాగా, ఒక్కో దుస్తును ఉపయోగించే వ్యవధి 36 శాతం తగ్గింది.

**చిలీకి ఇంత బట్టల వ్యర్థం ఎలా వస్తోంది?**

ఉత్తర చిలీలోని ఇకికే, ఆల్టో హోస్పిసియో ప్రాంతాలు అంతర్జాతీయంగా సెకండ్‌హ్యాండ్, అదనపు దుస్తుల వాణిజ్యానికి కీలక కేంద్రాలుగా మారాయి. 2022లోనే చిలీకి 1.24 లక్షల టన్నుల సెకండ్‌హ్యాండ్ టెక్స్‌టైల్స్ దిగుమతి అయ్యాయని చిలీ నేషనల్ కస్టమ్స్ డేటాను ఉటంకిస్తూ ఖచీజ్రూ తెలిపింది. వీటిలో కొంత భాగం స్థానికంగా లేదా ఇతర దేశాల్లో తిరిగి అమ్ముడవుతుంది. కానీ అమ్ముడుకాని, తిరిగి ఉపయోగించలేని దుస్తులు చివరకు వ్యర్థాలుగా మారుతున్నాయి. ఇకికే ఫ్రీ-ట్రేడ్ జోన్ కారణంగా దిగుమతులు పెద్ద ఎత్తున జరుగుతుండటం కూడా ఈ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోంది. చౌకగా వచ్చే భారీ మొత్తంలో దుస్తుల్లో కొంత భాగానికి మార్కెట్ లేకపోవడంతో అవి అక్రమంగా ఎడారి ప్రాంతాలకు తరలిస్తున్నారు. అయితే ఇక్కడికి వచ్చి కొంతమంది పేదలు అందులో కాస్త మంచిగా ఉన్న వాటిని ఎరుకొని తీసుకెళ్తుంటారు.

**ఎడారిలో బట్టలు ఎందుకు ప్రమాదకరం?**

అటకామా ఎడారి చాలా పొడి ప్రాంతం కావడంతో అక్కడ పడేసిన దుస్తులు సాధారణ చెత్తలా త్వరగా కుళ్లిపోవు. ముఖ్యంగా పాలిస్టర్, నైలాన్ వంటి సింథటిక్ ఫైబర్లతో తయారైన బట్టలు పర్యావరణంలో ఎక్కువకాలం మిగిలిపోతాయి. కొన్ని చోట్ల ఈ దుస్తులకు నిప్పుపెట్టడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోంది. బహిరంగంగా టెక్స్‌టైల్ వ్యర్థాలను కాల్చడం వల్ల గాలి కాలుష్యం, హానికరమైన పొగలు, మానవ ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఖచీజ్రూ హెచ్చరిస్తోంది.

**నేల, నీరు, గాలిపైనా ప్రభావం**

టెక్స్‌టైల్ వ్యర్థాల్లోని కొన్ని రసాయనాలు నేలలోకి చేరి కాలుష్యానికి కారణమయ్యే అవకాశం ఉంది. సింథటిక్ బట్టలు కాలక్రమంలో సూక్ష్మ ప్లాస్టిక్ ఫైబర్లుగా విడిపోయే ప్రమాదం కూడా ఉంది. ఖచీజ్రూ ప్రకారం సరిగ్గా నిర్వహించని టెక్స్‌టైల్ వ్యర్థాలు నేలలోకి రసాయన కాలుష్యాలను చేరవేసి, నీటి వనరులను కలుషితం చేసే అవకాశం ఉంది.

**పరిష్కారం కోసం చిలీ చర్యలు**

ఈ సమస్యను ఎదుర్కొనేందుకు చిలీ ప్రభుత్వం 2040 వరకు టెక్స్‌టైల్స్ కోసం సర్క్యులర్ ఎకానమీ స్ట్రాటజీపై పనిచేస్తోంది. ఉపయోగించిన దుస్తులను పారేయడం కంటే వాటిని తిరిగి ఉపయోగించడం, మరమ్మతు చేయడం, రీసైకిల్ చేయడం, కొత్త ఉత్పత్తులుగా మార్చడం వంటి విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**అసలు సమస్య మన షాపింగ్ అలవాట్లలోనే!**

అటకామాలో కనిపిస్తున్న బట్టల కొండలు కేవలం చిలీ సమస్య కాదు. తక్కువ ధరకు ఎక్కువ బట్టలు కొనడం, కొద్దిసార్లు మాత్రమే ఉపయోగించి పారేయడం, అమ్ముడుకాని స్టాక్‌ను కొత్త ఉత్పత్తులతో భర్తీ చేయడం వంటి ఫాస్ట్ ఫ్యాషన్ వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా వ్యర్థాలను పెంచుతోంది. ఖచీజ్రూ కూడా ఉత్పత్తి తగ్గించడం, బట్టల జీవితకాలాన్ని పెంచడం, రీయూజ్, రిపేర్, రీసైక్లింగ్ వంటి సర్క్యులర్ విధానాలే దీర్ఘకాలిక పరిష్కారమని చెబుతోంది.

# ఇల్లు కట్టిస్తున్నారా పిల్లర్లు, స్లాబ్ కోసం ఏ రాడ్ బెస్ట్? వాటిలో రకాలు, గ్రేడ్లు తెలుసుకోండి!

ఇంటి నిర్మాణంలో పిల్లర్లు, బీములు, స్లాబ్‌లకు ుమీ స్టీల్ రాడ్లు కీలకం. ఖీవ 415, ఖీవ 500, ఖీవ 550 వంటి గ్రేడ్లు ఉన్నాయి. 8, 10, 12, 16, 20, 25 మిల్లీమీటర్ల సైజుల్లో రాడ్లు లభిస్తాయి. స్లాబ్‌కు ఏ రాడ్డు వాడాలో స్పాన్, లోడ్, డిజైన్ ఆధారంగా ఇంజినీర్ నిర్ణయిస్తారు. ఇల్లు నిర్మించేటప్పుడు సిమెంట్, ఇసుక, ఇటుకలతో పాటు ఐరన్ రాడ్ల ఎంపిక కూడా చాలా కీలకం. ముఖ్యంగా పిల్లర్లు, బీములు, స్లాబ్ వంటి ఆర్‌సీసీ నిర్మాణాల్లో ఉపయోగించే ఐరాన్ రాడ్ల నాణ్యత, వ్యాసం, గ్రేడ్ సరిగ్గా ఉండాలి. రాడ్ బలంగా ఉంటేనే ఇల్లు బలంగా ఉంటుందనుకోవడం కూడా సరైంది కాదు. నిర్మాణ డిజైన్‌కు అనుగుణంగా సరైన రకం, సరైన సైజు రాడ్లను ఉపయోగించడం ముఖ్యం.

**ఐరన్ రాడ్లలో ప్రధానంగా ఎన్ని రకాలు?**

ఇంటి నిర్మాణంలో సాధారణంగా ుమీ బార్లు ఎక్కువగా ఉపయోగిస్తారు. వీటిలో ఖీవ 415, ఖీవ 500, ఖీవ 550, ఖీవ 600 వంటి గ్రేడ్లు ఉంటాయి. ఇక్కడ ఉన్న సంఖ్య స్టీల్ కనీస దిగుబడి బలాన్ని సూచిస్తుంది. ఉదాహరణకు ఖీవ 500 అంటే కనీస ఈల్డ్ స్ట్రెంత్ 500 వీఖు. ఇవే కాకుండా నిర్మాణ అవసరాన్ని బట్టి వీఅశ్రీంస ్‌వవశ్రీ లేదా ఇతర ప్రత్యేక స్టీల్ బార్లను కూడా ఉపయోగించవచ్చు. అయితే సాధారణ ఆర్‌సీసీ ఇళ్లలో ుమీ బార్లే విస్తృతంగా వాడుతున్నారు.

**Fe 415, Fe 500, Fe 550 అంటే ఏమిటి?**

Fe 415 రాడ్లు మంచి డక్టిలిటీ, అంటే వంగే సామర్థ్యం కలిగి ఉంటాయి. కొన్ని ప్రత్యేక నిర్మాణాల్లో వీటిని ఉపయోగిస్తారు.

Fe 500 ప్రస్తుతం సాధారణ భవన నిర్మాణాల్లో విస్తృతంగా కనిపించే గ్రేడ్. బలం, డక్టిలిటీ మధ్య మంచి సమతుల్యత ఉంటుంది.

Fe 550 మరింత అధిక బలం కలిగిన స్టీల్. భారీ లోడ్లు ఉండే నిర్మాణాల్లో ఇంజినీరింగ్ డిజైన్ ప్రకారం ఉపయోగించవచ్చు.

అయితే గ్రేడ్ ఎక్కువైతే రాడ్ మంచిది అని మాత్రమే నిర్ణయించకూడదు. నిర్మాణ డిజైన్‌కు ఏ గ్రేడ్ అవసరమో స్ట్రక్చరల్ ఇంజినీర్ నిర్ణయించాలి.




**రాడ్లలో గేజ్ ఉంటుందా?**

సాధారణంగా నిర్మాణ రాడ్లను గేజ్ కంటే మిల్లీమీటర్లలో ఉన్న వ్యాసం (ఐఱaఎవ్‌వతీ) ఆధారంగా గుర్తిస్తారు. మార్కెట్లో 8 ఎఎ, 10 mm,, 12 mm, 16 mm,, 20 mm,, 25 ఎఎ వంటి సైజుల్లో మీ బార్లు లభిస్తాయి. 8, 10 ఎఎ రాడ్లను సాధారణంగా స్లాబ్‌లో డిస్ట్రిబ్యూషన్ లేదా ఇతర అవసరాలకు, 12 ఎఎ, 16 ఎఎ, 20 ఎఎ, 25 ఎఎ వంటి రాడ్లను నిర్మాణ డిజైన్ ప్రకారం బీములు, పిల్లర్లు, ఫుటింగ్స్ వంటి చోట్ల ఉపయోగించవచ్చు.


**స్లాబ్ బలంగా ఉండాలంటే ఏ రాడ్డు?**


స్లాబ్‌కు ఒకే రకం లేదా ఒకే సైజు రాడ్ తప్పనిసరిగా ఉపయోగించాలనే నియమం లేదు. స్లాబ్ స్పాన్, లోడ్, భవనం డిజైన్, మట్టి పరిస్థితులు, భవిష్యత్ వినియోగం వంటి అంశాల ఆధారంగా రాడ్ల సైజు, స్పేసింగ్, గ్రేడ్ నిర్ణయిస్తారు. సాధారణంగా ుమీ ఖీవ 500 గ్రేడ్‌ను అనేక నివాస నిర్మాణాల్లో ఉపయోగిస్తున్నప్పటికీ, మీ ఇంటికి ఏ గ్రేడ్, ఏ వ్యాసం అవసరమో స్ట్రక్చరల్ ఇంజినీర్ రూపొందించిన RCC డిజైన్ ప్రకారమే నిర్ణయించాలి.

**రాడ్డు కొనేటప్పుడు ఏం చూడాలి?**

రాడ్లపై ఉన్న గ్రేడ్, వ్యాసం, తయారీదారు వివరాలు, సంబంధిత నాణ్యత ప్రమాణాల గుర్తులు పరిశీలించాలి. రాడ్లను తుప్పు ఎక్కువగా పట్టినవి, వంకరలు లేదా పగుళ్లు ఉన్నవి కాకుండా నాణ్యమైనవి ఎంచుకోవాలి. ముఖ్యంగా స్లాబ్ బలం కోసం కేవలం ఖరీదైన రాడ్ కొనడం కంటే డిజైన్ ప్రకారం సరైన రాడ్, సరైన స్పేసింగ్, సరైన కాంక్రీట్ మిక్స్, క్యూరింగ్ చాలా ముఖ్యం.

# మీ పేరుపై ఎక్కువ మొబైల్ సిమ్‌లు తీసుకోలేరు పరిమితి విధించిన కేంద్రం ఇక నుంచి ఆ లిమిట్ వరకు మాత్రమే






కేంద్ర ప్రభుత్వం సిమ్ కార్డులకు సంబంధించి కొత్త రూల్స్ తీసుకొచ్చింది. ఇక నుంచి మీ పేరుపై ఎక్కువ సిమ్ కనెక్షన్లు తీసుకోలేరు. ఈ మేరకు కేంద్రం గరిష్ట పరిమితి విధించింది. తాజాగా టెలికాం కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆ వివరాలు ఇలా..

కేంద్ర ప్రభుత్వం సిమ్ కార్డులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిమ్ కార్డు రూల్స్‌లో మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇక నుంచి మీ పేరుపై ఎన్ని కావాలంటే అన్ని సిమ్ కార్డులు తీసుకోలేరు. ఈ మేరకు కేంద్రం ఆంక్షలు అమల్లోకి తీసుకొచ్చింది. ఇక నుంచి ఒక వ్యక్తి పేరుపై 9 కనెక్షన్ల ఉంటే.. కొత్త కనెక్షన్లు మంజూరు చేయవద్దని టెలికాం కంపెనీలకు కేంద్ర టెలికమ్యూనికేషన్స్ శాఖ ఆదేశాలు జారీ చేసింది.

**1 / 5**

ఇలాంటి చందాదారులను గుర్తించి వారికి కొత్త కనెక్షన్లు మంజూరు చేయకుండా నిరోధించాలని సూచించింది. ఆగస్ట్ 24 నుంచి ఇందుకు సంబంధించి సాంకేతిక, సంస్థాగత చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ పరిమితికి మించి సిమ్ కార్డులు పొందినవారి పేర్లు డిజిటల్ ఇంటెలిజెన్స్ ఫ్లాట్‌ఫామ్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ మేరకు టెలికాం సర్వీస్ ప్రొవైడర్లకు డాట్ సూచించింది.

**2 / 5**

ఇక తొమ్మిది కనెక్షన్లకు మించి సిమ్ కార్డులు కలిగి ఉన్న వ్యక్తుల ఫొటోలను డిజిటల్ ఇంటెలిజెన్స్ ఫ్లాట్‌ఫామ్‌లో అప్‌లోడ్ చేయాలని కేంద్రం కోరింది. దీని వల్ల గరిష్ట పరిమితికి మించి కనెక్షన్లు ఉన్నవారిని గుర్తించి వారికి కొత్త కనెక్షన్లు మంజూరు చేయకుండా ఉండటానికి ఈ చర్య ఉపయోగపడుతుంది. నవంబర్ 30లోపు డిజిటల్ ఇంటెలిజెన్స్ ఫ్లాట్‌ఫామ్స్‌తో ప్రక్రియను క్రమబద్ధీకరించాలని కోరింది.

**3 / 5**


కస్టమర్ అప్లికేషన్ ఫారం నిబంధనలు, షరతుల ప్రకారం ఒక టెలికాం సర్వీస్ ప్రొవైడర్ ద్వారా అటువంటి చర్యలు అమలు చేయబడే వరకు మొబైల్ కనెక్షన్ల కోసం అనుమతించే పరిమితిని దాటిన సమస్య పరిష్కారం అయ్యే వరకు ఒక రోజులో నిర్దేశిత పరిమితికి మించి యాక్టివ్ చేయబడ్డ ఏదైనా సిమ్ కార్డు తక్షణమే నిలిచివేయబడుతుందని పేర్కొంది.

**4 / 5**

చాలామంది వివిధ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి సిమ్ కార్డులను తీసుకుంటూ ఉంటారు. ఒకే పేరుపై అనేక కనెక్షన్లను కలిగి ఉంటారు. ఇక కొత్త సిమ్ కార్డు ఇచ్చేటప్పుడు ఫొటోతో సరిపోల్చేలా కొత్త విధానం తీసుకొచ్చారు. అయితే సంచార్ సాథీ పోర్టల్‌లోకి వెళ్లి మీ పేరుపై ఉన్న సిమ్ వివరాలను చెక్ చేసుకోవచ్చు.

# ‘థైరాయిడ్’ సమస్యలున్నాయా? ఇంట్లోనే ఇలాంటి సహజ చిట్కాలు పాటించండి!

థైరాయిడ్ కారణంగా ఆకస్మిక మార్పులు – డైట్?లో చిన్న మార్పులు చేసుకుంటే మంచిదంటున్న ఎక్స్?పర్ట్స్?!



చాలామంది తమలో కనిపిస్తున్న అలసటను, మూడ్ స్వింగ్స్‌ను కేవలం పని ఒత్తిడి అనుకుని పొరబడుతుంటారు. కానీ, హఠాత్తుగా పెరిగే బరువు, మానసిక స్థితిలో మార్పుల వెనుక థైరాయిడ్ అసమతుల్యత ఉండే అవకాశం ఉంది. మన గొంతు భాగంలో ఉండే ఈ చిన్న సీతాకోకచిలుక ఆకారపు గ్రంథి, మన శరీర జీవక్రియలను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుందంటున్నారు నిపుణులు. ఇది సరిగ్గా పనిచేయనప్పుడు కేవలం శారీరక శక్తే కాదు, మన మానసిక ప్రశాంతత కూడా దెబ్బతింటుందని చెబుతున్నారు. అందుకే, ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కొన్ని సులభమైన, సహజమైన ఇంటి చిట్కాలు సూచిస్తున్నారు.

## సెలెనియం అధికంగా ఉండే ఆహారాలు :

థైరాయిడ్ పనితీరును సక్రమంగా ఉంచడంలో సెలెనియం అనే ముఖ్యమైన ఖనిజం కీలక పాత్ర పోషిస్తుంది. బ్రెజిల్ నట్స్, పొద్దుతిరుగుడు విత్తనాలు, చేపలలో సెలెనియం పుష్కలంగా ఉంటుంది. ఇవి థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి తోడ్పడతాయంటున్నారు నిపుణులు. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం ద్వారా థైరాయిడ్?ను సమతుల్యంగా ఉంచుకోవచ్చని చెబుతున్నారు.

## కొబ్బరి నూనె :

ఇందులో మీడియం చైన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి థైరాయిడ్ పనితీరుకు మద్దతు ఇస్తాయి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం లేదా వంటలో ఉపయోగించడం వల్ల హార్మోన్ ు3 హార్మోన్?గా మారే ప్రక్రియ మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి ఇది చాలా ముఖ్యమంటున్నారు. అందుకే, దీన్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు.

## అశ్వగంధ :

అశ్వగంధ అనేది థైరాయిడ్ ఆరోగ్యానికి తోడ్పడే ఒక శక్తివంతమైన అడాప్టోజెనిక్ మూలిక. ఇది ఒత్తిడిని తగ్గించడానికి, కార్టిసాల్ స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. ఇది థైరాయిడ్ పనితీరుపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. దీన్ని సప్లిమెంట్ లేదా టీ రూపంలో తీసుకోవచ్చంటున్నారు. అయితే, సరైన మోతాదు కోసం ఆరోగ్య నిపుణులను సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు.

## యోగా, ధ్యానం :

ఆరోగ్యకరమైన థైరాయిడ్ కోసం ఒత్తిడిని నిర్వహించడం చాలా ముఖ్యం. క్రమం తప్పకుండా యోగా, ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఫలితంగా, థైరాయిడ్ పనితీరు మెరుగవుతుంది. ఈ పద్ధతులను దినచర్యలో భాగం చేసుకోవడం వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందవచ్చు.

## సహజ వనరుల నుంచి లభించే అయోడిన్ :

థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి అయోడిన్ చాలా అవసరం. సముద్రపు నాచు (సీవీడ్), అయోడైజ్డ్ ఉప్పు, సముద్రపు ఆహారం వంటి వాటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల థైరాయిడ్ ఆరోగ్యానికి మంచిదంటున్నారు నిపుణులు. అయితే, అయోడిన్?ను తగినంత మోతాదులోనే తీసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు. ఎందుకంటే, ఇది ఎక్కువైతే థైరాయిడ్ పనితీరు దెబ్బతినే ప్రమాదం ఉందని తెలియజేస్తున్నారు.


## పరిశోధన మూలాలు :

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# గ్యాస్ నొప్పా? గుండె పోటా? రెండింటికీ తేడా ఏంటీ?

ఛాతీలో అసౌకర్యంగా ఉందా? – అయితే, అది గ్యాస్ సమస్య కాకపోవచ్చని నిపుణుల హెచ్చరిక!

గుండెపోటు లక్షణాలు



అత్యవసర వైద్య సేవల కోసం 108కు వచ్చే కాల్స్?లో ఎక్కువ శాతం గుండె సమస్యలకు సంబంధించినవే. తాజాగా ఓ సంస్థ విడుదల చేసిన డేటా ప్రకారం, మొత్తం కాల్స్?లో ఏడు వేల రకాల ఇవే ఉంటున్నాయి. అయితే, ఇలాంటి కాల్స్? చేసే వారిలో ఇది గ్యాస్? కారణంగా నొప్పా లేదంటే గుండె పోటా అనే గందరగోళం ఉంది. ఈ క్రమంలో రెండింటి విషయంలో జాగ్రత్తగా ఉండాలని గుండె వైద్య నిపుణులు సూచిస్తున్నారు. వికారం, తల తిరగడం, అజీర్తి, ఛాతీ భాగంలో అసౌకర్యంగా ఉండటం ఇలాంటి లక్షణాలు వేధిస్తుంటే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. దీన్ని చాలా మంది గ్యాస్ట్రిక్ సమస్యగా భావిస్తున్నారు.

## రెండింటికీ తేడా ఇదీ :

గ్యాస్ట్రిక్ ఇబ్బంది ఉంటే, పొట్ట పై భాగం, ఛాతీ కింద నొప్పి, గుండెలో మంట, కడుపు ఉబ్బరం ఉంటోంది. గుండె పోటు లక్షణాలు ప్రతిసారీ గ్యాస్ట్రిక్ ఇబ్బందిగా భావించడానికి వీలు లేదు. గుండెకు రక్త సరఫరా తగ్గడం, గుండెపోటుకు సూచనగా ఇదే తరహా లక్షణాలు కన్పిస్తాయి. అలాగే, వయసు, డయాబెటిస్, బీపీ లాంటి లక్షణాలను పరిగణనలోకి తీసుకొని గుండె నొప్పిగా అనుమానించాలని అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. హాస్పిటల్?కి గ్యాస్ట్రిక్ సమస్యతో వచ్చే వారిని పరిశీలించినప్పుడు నెలకు సగటున 10 మందిలో అది గ్యాస్ట్రిక్ కాకుండా గుండె సమస్యగా తేలుతోంది. గుండెకు రక్త సరఫరా చేసే నాళాల్లో బ్లాక్స్ ఉండటం ఇతర హార్ట్ ప్రాబ్లమ్స్ వల్ల గుండె ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుంది. ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు చాలా మంది మందులు వాడుతుంటారు. కొందరికి ఏ మాత్రం ఉపశమనం లభించకపోగా సమస్య తీవ్రమవుతుంది. నిర్లక్ష్యం చేయకుండా ముందే డాక్టర్లను సంప్రదించాలి. – డాక్టర్ రాజేష్, హృద్రోగ నిపుణులు

## ఈ జాగ్రత్తలు మరవొద్దు :

వేళాపాళా లేని ఆహారపు అలవాట్లు, అధికంగా జంక్?ఫుడ్స్ తీసుకోవద్దు. అలాగే, ధూమపానానికి, మద్యపానానికి దూరంగా ఉండాలి. డయాబెటిస్, హైబీపీ గుండె వ్యాధులకు దారి తీస్తాయి. గుండె ఆరోగ్యంపై అప్రమత్తత లేకపోతే, కొన్నిసార్లు ఆకస్మిక గుండె వైఫల్యానికి దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సడన్ కార్డియాక్ అరెస్టు అయిన సందర్భంలో కార్డియో పల్మనరీ రిససిటేషన్ చేయాలి. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచిస్తున్నారు. 25 ఏళ్లు దాటిన తర్వాత జాగ్రత్తగా ఉండాలి. రోజూ కనీసం అరగంట, వారానికి ఐదు రోజులు ఎక్సర్?సైజ్ చేయాలి. రోజూ 6-7 గంటల పాటు కలత లేని నిద్రపోవాలి. తల్లిదండ్రుల్లో ఎవరికైనా గుండె సమస్యలు ఉంటే, పిల్లలు కూడా అప్రమత్తంగా ఉండాలి. డయాబెటిస్, హైబీపీ ఉంటే నియంత్రణలో పెట్టుకోవాలి. రోజూ వారీ ఆహారంలో తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, తృణ ధాన్యాలు, గుడ్లు, చికెన్, చేపలు, నట్స్ తీసుకోవాలి. కార్బోహైడ్రేట్లను తక్కువగా తీసుకోవాలి. పిల్లలకు మంచి ఆహారపు అలవాట్లను నేర్పించాలంటున్నారు నిపుణులు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ‘మతిమరుపు, అలసట’ కేవలం ఒత్తిడేనా? మీ మెదడు పంపే డేంజర్ సిగ్నల్స్!

మెదడు వృద్ధాప్యం ఈ లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయకూడదంటున్న నిపుణులు!



మన మెదడు మనకు తెలియకుండానే నిశ్శబ్దంగా వృద్ధాప్యానికి లోనవుతూ ఉండవచ్చు. అది ఒక పెద్ద సమస్యగా మారేంత వరకు మనం పట్టించుకోకపోవచ్చు. న్యూరోడీజెనరేషన్ (మెదడు కణాలు క్షీణించడం) అనేది 70 ఏళ్ల వయస్సు వచ్చేంత వరకు ఆగదని, అది దశాబ్దాల ముందే ప్రారంభమవుతుందని నిపుణులు చెబుతున్నారు. మనం సాధారణంగా అనుకునే మానసిక అలసట, మతిమరుపు, మూడ్? స్వింగ్స్, ఆలోచనలలో స్పష్టత లోపించడం వంటివి కేవలం ‘ఒత్తిడి’ లేదా ‘శారీరక అలసట’ వల్ల మాత్రమే వచ్చేవి కావు. అవి మన మెదడు పనితీరు, దాని నరాల వ్యవస్థ మందగిస్తున్నాయని చెప్పడానికి ప్రారంభ సంకేతాలని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఈ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే, సరైన జాగ్రత్తల ద్వారా మెదడును ఆరోగ్యంగా రక్షించుకోవడమే కాకుండా, దానిని తిరిగి పునరుజ్జీవింపజేయవచ్చు.

## మానసిక అలసట :

చిన్నపాటి సాధారణ పనులు చేసిన తర్వాత కూడా మీరు తీవ్రమైన మానసిక అలసటకు లోనవుతున్నారా? రోజువారీ ఈ-మెయిల్‌లకు సమాధానం ఇవ్వడం లేదా సాధారణ సంభాషణలు చేయడం వంటి పనులు కూడా మిమ్మల్ని పూర్తిగా అలసిపోయేలా చేస్తున్నాయా? అయితే, అది మీ మెదడులోని మైటోకాండ్రియా పనితీరు దెబ్బతిన్నదనడానికి సంకేతం కావచ్చు. మైటోకాండ్రియా సరిగ్గా పనిచేయనప్పుడు మెదడుకు అవసరమైన శక్తి ఉత్పత్తి మందగిస్తుందంటున్నారు నిపుణులు. దీనివల్లనే ఇలాంటి తీవ్రమైన అలసట ఎదురవుతుందని చెబుతున్నారు.

## పదాలు గుర్తుకురాకపోవడం :

మాట్లాడేటప్పుడు సరైన పదాలు సకాలంలో గుర్తుకురాక ఇబ్బంది పడటం లేదా ఏదైనా పదం “నాలిక చివరి వరకు వచ్చి కూడా బయటకు రాకపోవడం” వంటివి తీవ్ర నిరాశకు గురిచేస్తాయి. ఈ విధమైన సమస్య తరచుగా శరీరంలో లేదా మెదడులో ఉండే దీర్ఘకాలిక వాపు లేదా రక్తంలో చక్కెర స్థాయిలలో వచ్చే హెచ్చుతగ్గుల వల్ల సంభవిస్తుంది.

## హఠాత్తుగా మూడ్ మారడం :

అకస్మాత్తుగా మానసిక స్థితి మారడం (మూడ్ స్వింగ్స్) అనేది మెదడు ఆరోగ్యం మందగిస్తుందనడానికి మరొక ముఖ్యమైన సంకేతమంటున్నారు నిపుణులు. చిన్న విషయాలకే చిరాకు పెరగడం లేదా హఠాత్తుగా మూడ్ మారిపోవడం వంటివి న్యూరోఇన్‌ఫ్లమేషన్, నిద్రలేమి లేదా రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పడిపోవడం వల్ల సంభవించవచ్చని చెబుతున్నారు. ఈ సమస్యలు మెదడులోని భావోద్వేగ నియంత్రణ కేంద్రంపై తీవ్ర ప్రభావం చూపుతాయి.

## సరిగ్గా నిద్రపట్టకపోవడం :

రోజంతా తీవ్రమైన శారీరక, మానసిక అలసట ఉన్నప్పటికీ రాత్రి వేళల్లో సరిగ్గా నిద్రపట్టకపోవడం అనేది ఒక ప్రమాద సంకేతం. ఇది మెదడు అంతర్గత గడియారం అయిన సుప్రాఖయాస్మాటిక్ న్యూక్లియస్ అనేది క్రమబద్ధీకరణను కోల్పోయిందని లేదా దాని పనితీరు దెబ్బతింటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ భాగం సరిగ్గా పనిచేయనప్పుడు శరీరం ఎప్పుడు నిద్రపోవాలో, ఎప్పుడు మేల్కోవాలో గుర్తించలేక ఇబ్బంది పడుతుంది.

## శబ్దాలు లేదా కాంతి పట్ల సున్నితత్వం :

మెదడు ఆరోగ్యం మందగిస్తుందనడానికి కొన్ని సంకేతాలు చాలా సూక్ష్మంగా ఉంటాయి. సాధారణ శబ్దాలు లేదా వెలుతురును కూడా భరించలేకపోవడం, వాటి వల్ల చిరాకు లేదా ఇబ్బంది కలుగుతాయి. శరీరంలో లేదా మెదడులో ఉండే వాపు లేదా న్యూరోట్రాన్స్‌మిటర్ల అసమతుల్యత వల్ల నాడీ వ్యవస్థ తీవ్రమైన ఉద్దీపనకు గురవుతుందని చెప్పడానికి ఇది ఒక స్పష్టమైన సంకేతమని నిపుణులు చెబుతున్నారు.

## భోజనం తర్వాత బ్రెయిన్ ఫాగ్ :

భోజనం చేసిన తర్వాత, ముఖ్యంగా కార్బోహైడ్రేట్లు లేదా ప్రాసెస్ చేసిన ఆహారాలు తిన్న వెంటనే ఆలోచనలలో స్పష్టత లోపించడం లేదా తీవ్రమైన మగతగా అనిపించడం మరొక ముఖ్యమైన సంకేతం. ఇది మెదడులో ఇన్సులిన్ నిరోధకతను సూచించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితినే కొన్నిసార్లు ‘టైప్? 3 డయాబెటిస్’ అని కూడా పిలుస్తారు.

## గదిలోకి ఎందుకు వచ్చామో మర్చిపోవడం :

ఒక గదిలోకి ప్రవేశించిన తర్వాత, అసలు అక్కడికి ఎందుకు వచ్చామో, ఏం వెతుకుతున్నామో అకస్మాత్తుగా మర్చిపోయే వింత పరిస్థితిని మీరు ఎప్పుడైనా ఎదుర్కొన్నారా? ఇటువంటి స్వల్ప గందరగోళం అనేది మెదడులోని హిప్పోకాంపస్ పనితీరు మందగిస్తుందనడానికి ప్రారంభ సంకేతం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. హిప్పోకాంపస్ అనేది జ్ఞాపకశక్తికి, స్థలాలు, దూరాలను అంచనా వేయడానికి కీలకమైన మెదడు భాగమని అంటున్నారు. అయితే, ఈ లక్షణాలు కేవలం ప్రారంభ హెచ్చరిక సంకేతాలు మాత్రమేనని. ఇవి మెదడు పూర్తిగా క్షీణించిపోయిందని అర్థం కాదని నిపుణులు చెబుతున్నారు. ఈ సంకేతాలను ముందుగానే గుర్తిస్తే- జీవనశైలి మార్పుల ద్వారా మెదడు మళ్లీ కొత్త కణాలను ఏర్పరుచుకోగలదని, జ్ఞాపకశక్తిని బలోపేతం చేయగలదని, తన శక్తిని తిరిగి పునరుద్ధరించుకోగలదని అంటున్నారు.

## పరిశోధన మూలాలు :

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బరువు తగ్గినప్పుడు శరీరంలోని కొవ్వు ఏమవుతుంది? తెలిస్తే ఆశ్చర్యపోతారు!

కొవ్వు ఎలా కరుగుతుంది? అది శరీరం నుంచి బయటకు ఎలా వెళ్తుంది?

శరీరంలో కొవ్వు



ఊబకాయంతో ఉన్న ఒక వ్యక్తి కొన్ని నెలల తర్వాత బాగా బరువు తగ్గడం చూసినప్పుడు, ‘వావ్! ఎంత బరువు తగ్గారు! ఆ కొవ్వు అంతా ఎక్కడికి పోయింది?’ అని ఆశ్చర్యపోవడం సహజం. చాలా మంది ఆ కొవ్వు అంతా చెమట రూపంలోనో లేదా మలమూత్రాల వంటి వ్యర్థాల రూపంలోనో బయటకు వచ్చేస్తుందని పొరపాటుగా అనుకుంటారు. కానీ, మనం కోల్పోయే కొవ్వులో అత్యధిక భాగం మనం పీల్చి వదిలే గాలిలోనే కలిసిపోతుందని మీకు తెలుసా? అవును, ఇది నిజం! మనం శ్వాస ద్వారా బయటకు వదిలే కార్బన్ డయాక్సైడ్ మనం కరిగించే కొవ్వులో ఒక ప్రధాన భాగం.

## ఆహారం నుంచి శరీరంలోకి కొవ్వు ఎలా చేరుతుంది? :

మనం బరువు తగ్గాలంటే తీసుకునే కేలరీల పరిమాణాన్ని తగ్గించి, వ్యాయామం ద్వారా ఎక్కువ కేలరీలను ఖర్చు చేయాలని మనందరికీ తెలుసు. కానీ ముందుగా, శరీరంలో ఈ కొవ్వు ఎలా నిల్వ చేయబడుతుందో అర్థం చేసుకోవడం ముఖ్యం. మనం తినే ఆహారంలోని కొవ్వును మన జీర్ణవ్యవస్థ ఫ్యాటీ ఆమ్లాలు అని పిలువబడే చిన్న భాగాలుగా విడగొడుతుంది. ఈ ఫ్యాటీ ఆమ్లాలు రక్తప్రవాహం ద్వారా శరీరం అంతటా రవాణా చేయబడి, కణ నిర్మాణం, హార్మోన్ల నియంత్రణ, అవయవాల రక్షణ వంటి ముఖ్యమైన విధులకు ఉపయోగపడతాయి. శరీరానికి శక్తి అవసరమైనప్పుడు లేదా తగినంత ఆహారం అందుబాటులో లేనప్పుడు వాడుకోవడానికి, మిగిలిన కొవ్వు ఆమ్లాలను శరీరం ట్రైగ్లిజరైడ్లుగా మార్చి కొవ్వు కణాలలో భద్రపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. ‘మతిమరుపు, అలసట’ కేవలం ఒత్తిడేనా? – మీ మెదడు పంపే డేంజర్ సిగ్నల్స్!

## శరీరంలో కొవ్వు ఎక్కువగా నిల్వ ఉంటుంది? :

మన శరీరంలో రెండు ముఖ్యమైన ప్రదేశాలలో కొవ్వు నిల్వ ఉంటుంది.

## చర్మం కింద కొవ్వు :

మన పొట్ట, తొడలు, చేతుల చర్మం కింద చేరే కొవ్వు. మనం బరువు తగ్గేటప్పుడు సాధారణంగా ఈ కొవ్వు ఎక్కువగా కరుగుతుంది.

## విసరల్ ఫ్యాట్ :

ఇది మన పొట్ట భాగంలోని కాలేయం, ప్రేగులు వంటి ముఖ్యమైన అవయవాల చుట్టూ లోపలి భాగంలో ఉండే కొవ్వు.

## బరువు తగ్గేటప్పుడు ఏం జరుగుతుంది? :

మనం తినే ఆహార పరిమాణాన్ని తగ్గించి, వ్యాయామాలు చేసేటప్పుడు శరీరానికి కావలసిన శక్తి వెంటనే లభించదు. దీనివల్ల శరీరంలో ఒక రకమైన ‘శక్తి కొరత’ ఏర్పడుతుంది. ఈ సమయంలో, నిల్వ ఉన్న కొవ్వును ఉపయోగించుకోమని మెదడు, హార్మోన్ల నుంచి కొవ్వు కణాలకు సమాచారం అందుతుంది. ఈ సంకేతాలను అందుకున్న వెంటనే, కొవ్వు కణాలలో నిల్వ ఉన్న ట్రైగ్లిజరైడ్లు మళ్లీ కొవ్వు ఆమ్లాలుగా విచ్ఛిన్నమవుతాయి. ఈ ప్రక్రియను ‘లైపోలిసిస్’ అంటారు. ఇలా విడిపోయిన కొవ్వు ఆమ్లాలు కణాల శక్తి కేంద్రమైన మైటోకాండ్రియా ప్రాంతానికి తీసుకెళ్తాయి. అక్కడ ‘బీటా ఆక్సిడేషన్’ అనే రసాయన మార్పు జరుగుతుంది. ఇందులో కొవ్వు ఆమ్లాలు విభజించబడి, శరీరానికి కావలసిన శక్తిని ఇచ్చే ూూ అణువులుగా మారుతాయి. ఈ ప్రక్రియలోనే కొవ్వు పూర్తిగా విచ్ఛిన్నమై, కార్బన్? డై ఆక్సైడ్ నీరుగా మారుతుంది.

## కరిగే కొవ్వు ఎక్కడికి వెళుతుంది? :

### 84 శాతం కొవ్వు :

మనం శ్వాస ద్వారా వదిలే గాలి (జశీ2) రూపంలో శరీరం నుంచి బయటకు వెళుతుంది.

### 16 శాతం కొవ్వు :

నీటి రూపంలో చెమట, మూత్రం, ఇతర ద్రవాల ద్వారా బయటకు వెళుతుంది.

ఉదాహరణకు, మీరు 10 కిలోల బరువు తగ్గితే, అందులో 8.4 కిలోల కొవ్వు మీరు శ్వాస ద్వారా వదిలే గాలి (కార్బన్ డయాక్సైడ్) రూపంలో శరీరం నుంచి బయటకు పోతుంది. మిగిలిన 1.6 కిలోల కొవ్వు మాత్రమే నీటి రూపంలో మారి చెమట లేదా మూత్రం ద్వారా బయటకు వస్తుంది.

## కొవ్వును తగ్గించడానికి మనం ఏమి చేయాలి? :

గాలి రూపంలో కొవ్వు బయటకు వెళుతుంది కదా అని, ఒకే చోట కూర్చుని వేగంగా శ్వాస వ్యాయామాలు చేసినంత మాత్రాన కొవ్వు తగ్గిపోదు. ఎందుకంటే, శరీరానికి శక్తి అవసరమైనప్పుడు మాత్రమే కొవ్వు కణాలు విచ్ఛిన్నమై ఈ రసాయన ప్రక్రియ జరుగుతుంది.

## బరువు తగ్గడానికి సులువైన మార్గాలు :

### మితాహారం :

ప్రతిరోజూ శరీరానికి కావలసిన క్యాలరీల కంటే కొంచెం తక్కువగా, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి.

### వ్యాయామం :

నడక, పరుగు లేదా బలాన్ని పెంచే వ్యాయామాల్ను చేసినప్పుడు శరీరానికి శక్తి అవసరం పెరిగి, కొవ్వు వేగంగా కరుగుతుంది.

### కండరాలను బలోపేతం చేయడం :


వ్యాయామం చేయడం వల్ల కొవ్వు తగ్గడమే కాకుండా, కండరాల నాళాలు బలోపేతమై శరీరం దృఢంగా మారుతుంది.

## పరిశోధన మూలాలు :

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# ఎంతో ఖరీదైన మెదడు వైద్య పరీక్షలు సెల్?ఫోన్?తో గుర్తించేలా శాస్త్రవేత్తల ఆవిష్కరణ!

మెదడు వ్యాధికి మొబైల్ పరిష్కారం – స్వదేశీ సాంకేతికతతో వైద్యరంగంలో ముందడుగు!



అల్జీమర్స్ అనేది వృద్ధాప్యంలో మానవ మెదడుపై ప్రభావం చూపి, జ్ఞాపకశక్తిని క్రమక్రమంగా హరించే ఒక తీవ్రమైన వ్యాధి. ఈ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం అనేది ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సవాలుగా మారింది. భారతదేశంలో 2030 నాటికి సుమారు 76 లక్షల మంది ఈ వ్యాధి బారిన పడవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. సాధారణంగా ఈ వ్యాధిని గుర్తించడానికి ఉపయోగించే వీ=× లేదా ూజు స్కాన్ వంటి పరీక్షలు చాలా ఖరీదైనవి. ఇవి సామాన్య ప్రజలకు సులభంగా అందుబాటులో లేవు. ఇటువంటి పరిస్థితుల్లో, మన భారతీయ శాస్త్రవేత్తలు రూపొందించిన ఒక కొత్త ఆవిష్కరణ, చాలా తక్కువ ఖర్చుతో స్మార్ట్‌ఫోన్ సహాయంతోనే అల్జీమర్స్ వ్యాధిని గుర్తించే సరికొత్త మార్గాన్ని సుగమం చేసింది.

## అల్జీమర్స్ వ్యాధి ఎందుకు వస్తుంది? :

మన మెదడులోని కణాలు ఒకదానితో ఒకటి సమాచారాన్ని మార్పిడి చేసుకోవడానికి అనేక ప్రొటీన్లు సహాయపడతాయి. ఇందులో ‘అమైలాయిడ్-బీటా’ అనే ప్రొటీన్ సరిగ్గా మడతపడకుండా ఒకదానికొకటి అంటుకుని జిగట గడ్డలుగా మారినప్పుడే అల్జీమర్స్ వ్యాధి ప్రారంభమవుతుంది. ఈ విషపూరిత ప్రొటీన్ గడ్డలు మెదడు కణాల వెలుపల పేరుకుపోయి, నరాల మధ్య అనుసంధానాన్ని తెంచివేసి కణాలను నాశనం చేస్తాయి. దీనివల్ల మనుషులలో జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆలోచనా సామర్థ్యంలో గందరగోళం, ప్రవర్తనలో మార్పులు సంభవిస్తాయి.

## భారతీయ శాస్త్రవేత్తల సరికొత్త ఆవిష్కరణ :

కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం పరిధిలోని ‘జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్’ శాస్త్రవేత్తలు, ఈ అల్జీమర్స్ వ్యాధిని గుర్తించడానికి అనే కొత్త సాంకేతికతను అభివృద్ధి చేశారు. ఈ పద్ధతిలో -48 అనే అత్యంత చిన్న పరమాణువును ఉపయోగిస్తారు. ఈ పరమాణువు మెదడులోని అమైలాయిడ్-బీటా ప్రొటీన్ గడ్డలతో కలిసినప్పుడు, ఒక రకమైన కాంతిని విడుదల చేస్తుంది. ఒక ప్రత్యేకమైన యాప్ అమర్చిన స్మార్ట్‌ఫోన్ కెమెరా ద్వారా ఈ కాంతిలోని వైవిధ్యాలను, దాని తీవ్రతను అత్యంత కచ్చితత్వంతో చిత్రీకరించి, కొలవవచ్చు.

## స్మార్ట్‌ఫోన్ యాప్ ఎలా పని చేస్తుంది? :

సాధారణంగా, కేవలం కాంతిని మాత్రమే ఆధారంగా చేసుకుని వ్యాధి తీవ్రతను లెక్కించడం కష్టం. కానీ, ఈ సాంకేతికతలో ‘ఫ్లోరోసెన్స్ లైఫ్‌టైమ్’ అనే పద్ధతిని ఉపయోగిస్తారు. అంటే, ఆ కాంతి ఎంత సమయం పాటు నిలిచి ఉంటుంది అనే అంశాన్ని బట్టి, వ్యాధి ఏ దశలో ఉందనే దాన్ని స్మార్ట్‌ఫోన్ యాప్ అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తుంది. ఈ పద్ధతి చాలా కచ్చితమైనది కావడం వల్ల, తప్పుడు ఫలితాలు వచ్చే అవకాశాలు చాలా తక్కువ.




# ఆ హీరోయిన్ స్టైల్? 'ట్రోల్స్.. గ్రేట్' అంటున్న ఫ్యాన్స్

హాలీవుడ్ స్టార్ హీరోయిన్ అన్నా హాత్వే తన కొత్త సినిమా 'ది ఎండ్ ఆఫ్ ఓక్ స్ట్రీట్' ప్రీమియర్ ఈవెంట్‌లో సరికొత్త ఫ్యాషన్ లుక్‌లో మెరిసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఐస్-బ్లూ కేప్-స్టైల్ టాప్‌లో ప్రెగ్నెన్సీ గ్లోతో రెడ్ కార్పెట్‌పై మెరిసిన ఆమె స్టైలిష్ లుక్ ప్రస్తుతం నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొందరు ఆమె డ్రెస్సింగ్ సైడ్ చూసి విమర్శిస్తుంటే, మరికొందరు మాత్రం ఈ సమయంలోనూ ఎంతో కాన్ఫిడెంట్‌గా ప్రమోషన్స్‌లో పాల్గొనడం పట్ల ప్రశంసలు కురిపిస్తున్నారు.ఆ విశేషాలు చూద్దాం.. రెడ్ కార్పెట్‌పై అన్నా హాత్వే గ్లామరస్ లుక్: లాస్ ఏంజిల్స్‌లో జరిగిన 'ది ఎండ్ ఆఫ్ ఓక్ స్ట్రీట్' వరల్డ్ ప్రీమియర్‌కు అన్నా హాత్వే హాజరయ్యారు. ఈ వేడుకలో ఆమె ధరించిన ఐస్-బ్లూ కేప్-స్టైల్ సిల్క్ టాప్, దానికి మ్యాచింగ్ బ్లూ జీన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇక నేలను తాకేలా వెనుక భాగంలో పొడవాటి ట్రైల్ ఉన్న ఆ ఫ్లోవీ ఔట్‌ఫిట్ ఆమె ప్రెగ్నెన్సీ గ్లోను, బేబీ బంప్‌ను చాలా అందంగా కనిపించేలా చేసింది. సింపుల్ మేకప్, హై పోనీటైల్‌తో ఆమె ఎంతో గ్లామరస్‌గా మెరిసిపోయారు. సోషల్ మీడియాలో వైరల్.. ట్రోల్స్ మరియు మద్దతు: అన్నా హాత్వే రెడ్ కార్పెట్ లుక్ బయటకు రాగానే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే బేబీ బంప్ స్పష్టంగా కనిపించేలా డ్రెస్ వేసుకోవడంపై కొంతమంది నెటిజన్లు ప్రతికూలంగా స్పందిస్తూ "ఇదేం విచిత్రమైన స్టైల్?" అంటూ ట్రోల్స్ చేయడం మొదలుపెట్టారు. కానీ ఆమె అభిమానులు మాత్రం ఆ విమర్శలను గట్టిగా తిప్పికొడుతున్నారు. ఇక గర్భవతిగా ఉండి కూడా ఎంతో ఎనర్జిటిక్‌గా సినిమా ప్రమోషన్లలో పాల్గొనడం గ్రేట్ అని, ప్రెగ్నెన్సీని ఇలా సెలబ్రేట్ చేసుకోవడం అభినందనీయమని మద్దతుగా నిలుస్తున్నారు. తల్లిగా, హీరోయిన్‌గా బాధ్యతల సమతుల్యత: ఇటీవల లండన్‌లో జరిగిన తన మరొక చిత్రం 'ది ఒడిస్సీ' ప్రీమియర్ సందర్భంగా మాట్లాడుతూ, మాతృత్వాన్ని మరియు బిజీ కెరీర్‌ను బ్యాలెన్స్ చేయడం ఎంతో అద్భుతంగా ఉందన్నారు. "ఇది చాలా సరదాగా, కలలా అనిపిస్తోంది. కెరీర్‌లో ఇలాంటి మంచి రోజులు ఎల్లప్పుడూ ఉండవు, అందుకే ఈ సమయాన్ని నేను ఎంతగానో ఆస్వాది స్తున్నాను" అని ఆమె తెలిపారు. ఇక 43 ఏళ్ల అన్నా హాత్వే, తన భర్త ఆడమ్ షుల్‌మ్యాన్‌తో కలిసి మూడో బిడ్డకు జన్మనివ్వబోతున్నారు. ఇప్పటికే ఈ దంపతులకు జోనాథన్, జాక్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. సినిమా ప్రమోషన్లతో పాటు తన వ్యక్తిగత జీవితాన్ని ఎంతో ఆనందంగా గడుపుతున్న అన్నా హాత్వే స్టైల్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నప్పటికీ, ఆమె కాన్ఫిడెన్స్ అందరినీ ఆకట్టుకుంటోంది. విమర్శలను పక్కన పెట్టి తన కొత్త సినిమాల సక్సెస్, ప్రెగ్నెన్సీ సమయాన్ని ఆస్వాదిస్తున్న ఆమె తీరుపై ఫ్యాన్స్ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.




# టాలీవుడ్ గోల్డెన్ లెగ్.. నెక్స్ట్ ఏంటంటే.. ఆఫర్స్ వస్తున్నాయి


టాలీవుడ్ లో ఇప్పుడు రితికా నాయక్ పేరు ఓ బ్రాండ్ లా మారిపోయింది. ఈమె ఏ సినిమా చేస్తే అది కచ్చితంగా హిట్ అవుతుందనే సెంటిమెంట్ బలంగా పెరుగుతోంది. అశోక వనంలో అర్జున కళ్యాణం మూవీతో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ, ఆ తర్వాత హాయ్ నాన్న, మిరాయ్ తో హిట్స్ కొట్టింది. లేటెస్ట్ గా వరుణ్ తేజ్ కొరియన్ కనకరాజు కూడా సూపర్ హిట్ అవ్వడంతో ఇండస్ట్రీ అంతా ఆమెను లక్కీ చార్మ్ గా భావిస్తోంది. వరుస విజయాలతో గోల్డెన్ లెగ్ ఇమేజ్ సొంతం చేసుకుంది. రియలైజేషన్ ఆఫర్స్ వస్తున్నాయి కదా అని ఏది పడితే అది ఒప్పుకోకుండా చాలా తెలివిగా అడుగులు వేయడం రితికా స్పెషాలిటీ. స్క్రీన్ మీద క్యారెక్టర్ కి మంచి స్కోప్ ఉండేలా చూసుకుంటుంది. క్వాలిటీకి పక్కా అంటూ కెరీర్ ని ప్లాన్డ్ గా నిర్మించుకుంటోంది. ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న డ్యూయెట్ ప్రాజెక్ట్ తో ఆసక్తి రేపుతోంది. ఇలా సెలెక్టివ్ గా వెళ్లడం వల్లే సక్సెస్ ట్రాక్ పక్కాగా కొనసాగిస్తోంది. ఇక నెక్స్ట్ ఈ బ్యూటీ నుంచి రానున్న ప్రాజెక్ట్ మీద ఫోకస్ పడుతోంది. టాలెంటెడ్ యాక్టర్ సందీప్ కిషన్ తో కలిసి పవర్ పేట అనే సినిమాలో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు 25 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను చాలా గ్రాండ్ స్కేల్ లో నిర్మిస్తున్నారు. సందీప్ కిషన్ కెరీర్ లోనే ఇది ఒక హై బడ్జెట్ ప్రాజెక్ట్ గా రాబోతోంది. దీంతో మరో సాలిడ్ హిట్ గ్యారెంటీ అని సినీ జనాలు అనుకుంటున్నారు. ఈ పవర్ పేట



సినిమాను దర్శకుడు కృష్ణ చైతన్య డైరెక్ట్ చేస్తున్నాడు. రౌడీ ఫెలో, చల్ మోహన్ రంగ, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి లాంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేకమైన మార్క్ క్రియేట్ చేసుకున్నాడు. కంటెంట్ ని చాలా డిఫరెంట్ గా ప్రెజెంట్ చేయడంలో ఇతనికి మంచి పేరు ఉంది. కృష్ణ చైతన్య డైరెక్షన్ కు భారీ బడ్జెట్ తోడవడంతో ఈ సినిమాపై మేకర్స్ ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్నారు. ఈ మూవీలో రితికా నాయక్ క్యారెక్టర్ కి చాలా మంచి స్కోప్ ఉందని, ఆమె యాక్టింగ్ సినిమాకి పెద్ద ప్లస్ అవుతుందని తెలుస్తోంది. మంచి రోల్స్ చూసు కునే రితికా ఈ ప్రాజెక్ట్ ఒప్పుకుందంటే కంటెంట్ లో స్టఫ్ గట్టి గానే ఉంటుంది. ఇప్పటికే టాలీవుడ్ కి లక్కీ చార్మ్ లా మారిన ఈ భామ లక్, ఈసారి సందీప్ కిషన్ కు కూడా బాగా కలిసి వస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. వరుస ప్రాజెక్ట్స్ తో దూసుకుపోతున్నా, రితికా ఇం కాస్త స్పీడ్ పెంచితే బాగుంటుందని ఇండస్ట్రీ పెద్దలు చెబుతున్నారు. ట్రెండ్స్ వేగంగా మారుతున్న ఈ టైమ్ లో, ఆఫర్స్ వచ్చి నప్పుడే ఫాస్ట్ గా సినిమాలు సైన్ చేయడం మంచిదని సూచి స్తున్నారు. ఏదేమైనా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కాకుండా, తనదైన స్టైల్ లో హిట్స్ కొడుతూ ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ గా ఎదిగిపోయింది. ఇక పవర్ పేట సినిమాతో ఈ సక్సెస్ స్ట్రీక్ ఇంకా ఈ స్థాయికి వెళుతుందో చూడాలి.

# ఫ్యాషన్ ఐకాన్ ఫరియా అబ్దుల్లా కిల్లర్ లుక్

చిట్టి ఫరియాగా తెలుగు వారి గుండెల్లో స్థిరపడిపోయింది ఫరియా అబ్దుల్లా. కేవలం ఐదేళ్లలో ఇండస్ట్రీలో ఎంతో తెలివిగా సెలక్టివ్ గా కెరీర్ బండిని నడిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది ఈ భామ. పూర్తి వివరాల్లోకి వెళితే.. టాలీవుడ్ యంగ్ అండ్ డైనమిక్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా గ్లామర్ అండ్ ఫ్యాషన్ ప్రపంచంలో ఎప్పుడూ తనదైన మార్కును చూపిస్తూనే ఉంటుంది. ఇటీవల -డాన్స్ ఐకాన్ సీజన్ 2- వేదికపై ఈ భామ ధరించిన కస్టమ్ మేడ్ డెనిమ్ చీర సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. సాంప్రదాయ చీరకట్టుకి భిన్నంగా... స్ట్రీట్‌వేర్ యాటిట్యూడ్‌తో డెనిమ్ మెటీరియల్.. బూట్స్ -బెల్ట్‌లతో ఐశ్వర్య డిజైన్ చేసిన ఈ ఫ్యూజన్ లుక్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. శక్తి స్మరణ్ ఫోటోగ్రఫీ, అనుషా అలీ మేకప్‌లో ఫరియా సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్‌ను క్రియేట్ చేసిందంటూ నెటిజన్లు కామెంట్ల రూపంలో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. చిట్టి కిల్లర్ లుక్ అదిరిపోయిందంటూ కితాబు దక్కింది. ఫరియా అబ్దుల్లా 2026లో కూడా వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ ఏడాది -అనగనగా ఒక రాజు- చిత్రంలో పీతాంబరిగా కామియో పాత్రలో మెరవగా, -గాయపడ్డ సింహం- చిత్రంలో షాలిని అనే బలమైన పాత్రతో అలరించింది. వీటితో పాటు తమిళ-తెలుగు ద్విభాషా చిత్రంగా తెరకె క్కుతున్న -సిగ్మా-లోనూ ఫరియా కీలక పాత్ర పోషిస్తోంది. నటనలోనే కాకుండా డాన్స్, పాటల రచన, సింగింగ్‌లోనూ ప్రయో గాలు చేస్తూ తన బహుముఖ ప్రజ్ఞను నిరూపించుకుంటోంది. ప్రత్యేకించి ఫరియా నటిస్తున్న -సిగ్మా- సినిమా ఇప్పటికే షూ టింగ్ పూర్తి చేసుకుని విడుదలకి సిద్ధమవుతోంది. ఈ తమిళ-తెలుగు ద్విభాషా యాక్షన్ థ్రిల్లర్ లో ఫరియా అబ్దుల్లాతో పాటు సౌత్ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ నటీనటులు సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ఒక సరికొత్త కాన్సెప్ట్, సమాజంలో వై విధ్యమైన నేపథ్యం ఉన్న పాత్రల చుట్టూ తిరిగే కథాంశంతో ఈ చిత్రం రూపుదిద్దుకుందని తెలుస్తోంది. ఈ చిత్రం ద్వారా తమి ళంలో కూడా ఫరియా బలమైన పునాది వేసుకోవాలని భావిస్తోంది. ఈ ఐదేళ్లలో సాధించింది ఏమిటి? 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ -జాతి రత్నాలు- సినిమాలో -చిట్టి- (అడ్వకేట్ షామిలి) పాత్రతో కెరీర్ ప్రారంభించిన ఫరియా.. ఈ ఐదేళ్ల కాలం లో సుమారు ఏడెనిమిది సినిమాలలో నటించింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, బంగార్రాజు, లైక్ షేర్ & సబ్‌స్క్రైబ్, రావ ణాసుర, ఆ ఒక్కటీ అడక్కు, కల్కి 2898 ఏడీ, మత్తు వదలరా 2, గుర్రం పాపిరెడ్డి.. ఇలా వరుస అవకాశాలు దక్కిం చుకుంది. నటిగా మాత్రమే కాకుండా కొరియోగ్రాఫర్‌గా, లిరిసిస్ట్‌గా, సింగర్‌గా కూడా తన ప్రతిభను చాటుకుంది. తొలి చిత్రం తోనే విశేష గుర్తింపు తెచ్చుకుని... ఐదేళ్లలో ఇన్ని విభిన్నమైన ప్రాజెక్ట్‌లలో భాగమవ్వడం ఒక నటిగా గొప్ప విషయమేనని చెప్ప వచ్చు. అయితే ఫరియాలో ఉన్న అపారమైన ప్రతిభ, స్క్రీన్ ప్రెజెన్స్, కమాండింగ్ పర్సనాలిటీకి తగినట్లుగా పరిశ్రమలో తనకు మరింత పెద్ద అవకాశాలు, సోలో హిట్ చిత్రాలు రావాల్సి ఉందనేది విశ్లేషకులు- అభిమానుల అభిప్రాయం. కేవలం కామి యోలు, సెకండ్ లీడ్ లేదా సపోర్టింగ్ పాత్రలకే పరిమితం చేయకుండా... తనలోని పూర్తి స్థాయి నటిని బయటకు తీసే విధంగా ప్రధాన పాత్రలతో కూడిన లీడ్ ఆఫర్లు ఇస్తే ఫరియా స్టార్ గా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకునే అవకాశం ఉంది.



# నాని సినిమాల్లో ట్రెండింగ్ హీరోయిన్ల సెంటిమెంట్!

టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ తనదైన సహజ నటనతో కోట్లాది మంది ప్రేక్షకులను అలరిస్తున్న నేచురల్ స్టార్ నాని కథల ఎంపికలోనే కాకుండా హీరోయిన్ల సెలక్షన్‌లోనూ ప్రత్యేకమైన శైలిని పాటిస్తుంటారు. కెరీర్ ప్రారంభ రోజుల్లో జోడీల విషయంలో నిబంధనలు పెట్టుకోని నాని గడచిన కొన్ని సంవత్సరాలుగా మాత్రం పక్కా వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. ఆ సమయంలో ఏ హీరోయిన్ అయితే ఇండస్ట్రీలో ట్రెండ్ అవుతుంటారో? ఎవరి క్రేజ్ పీక్స్‌లో ఉంటుందో? వారినే తన సినిమాల్లో ప్రధాన తారగా ఎంపిక చేయడం అలవాటుగా మార్చుకున్నారు. ఈ సెంటిమెంట్ యాదృచ్ఛికం కాకుండా పకడ్బందీ మార్కెటింగ్ , సక్సెస్ ఫార్ములాగా మారుతుండటం విశేషం. ట్రెండింగ్‌లో ఉన్న నటీమణులతో జోడీ కట్టడం వల్ల సినిమాపై అప్పట్లోనే ఆటోమేటిక్‌గా హైప్ పెరుగుతుంది. కీర్తి సురేష్, సాయి పల్లవి, మృణాల్ ఠాకూర్, కృతి శెట్టి వంటి బ్యూటీస్ ఇండస్ట్రీలో సంచలనాలు సృష్టిస్తున్న తరుణంలోనే నాని వారిని తన సినిమాల్లోకి తీసుకొచ్చి విజయాలను అందుకున్నారు. ఈ ప్రణాళికాబద్ధమైన ఎంపికల వల్లే నాని సినిమాలు బాక్సాఫీస్ వద్ద మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటాయి. కీర్తి సురేష్‌తో -నేను లోకల్- చిత్రంలో జోడీ కట్టిన నాని ఆ తర్వాత -ఫిదా- సినిమాతో ఫుల్ ట్రెండ్‌లో ఉన్న సాయి పల్లవితో -ఎంసిఏ- సినిమా చేసి భారీ హిట్ కొట్టారు. అలాగే -సీతారామం-తో యూత్ హృదయాలను కొల్లగొట్టిన మృణాల్‌తో -హాయ్ నాన్న- వంటి క్లాసిక్ లవ్ స్టోరీని అందించారు. -ఉప్పెన-తో సంచలనం రేపిన కృతి శెట్టిని కూడా సరిగ్గా అదే క్రేజ్ సమయంలో తన చిత్రంలో భాగం చేసుకున్నారు. ఈ వరుస ఉదాహరణలన్నీ నాని హీరోయిన్ల ఎంపిక ఎంత పక్కాగా ఉంటుందో స్పష్టం చేస్తున్నాయి.

ప్రస్తుతం ఇదే సెంటిమెంట్‌ను కంటిన్యూ చేస్తూ నాని తాజా ప్రాజెక్ట్‌ల కోసం కూడా ట్రెండింగ్ బ్యూటీలనే తీసు కున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న -పారడైస్- చిత్రంలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారుతున్న కయాదు లోహర్ నటిస్తున్నారు. డ్రాగన్- హిట్ తో వెలిగిపోతున్న సమ యంలో..అమ్మడి ఫ్యూచర్ ముందుగానే గుర్తించి ఈ ప్రాజెక్ట్‌కు ఎంపిక చేయడం ఇండస్ట్రీలో చర్చనీ యాంశమైంది. అలాగే టాలెంటెడ్ డైరెక్టర్ సుజిత్ దర్శకత్వంలో నాని హీరోగా తెరకెక్కబోయే -బ్లడీ రోమియో- సినిమా కోసం కూడా మరో ట్రెండింగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే పేరు పరిశీలనలో బలంగా వినిపిస్తోంది. రీసెంట్ చిత్రాలతో కుర్రకారును ఆకట్టుకున్న ఈ భామకు నాని సరసన నటించే గోల్డెన్ ఛాన్స్ దక్కనుందని సమాచారం. ఆ రకంగా ప్రతి చిత్రానికి మార్కెట్‌లో ట్రెండ్‌లో ఉన్న నటీమణులను లాక్ చేయడం నాని సినిమాలకే ప్రత్యేక బలంగా మారుతోంది. మొత్తంగా నాని అనుసరిస్తున్న ట్రెండింగ్ హీరోయిన్ల సెంటిమెంట్ ఆయన కెరీర్‌కు ఎంతో ప్లస్ అవుతోంది. హీరో ఇమేజ్‌తో పాటు హీరోయిన్ క్రేజ్ కూడా తోడవడంతో ఆ సినిమా లపై అంచనాలు రెట్టింపు అవుతున్నాయి. రాబోయే రోజుల్లో కూడా నాని తన సినిమాల కోసం ఇలాంటి క్రేజీ కాంబినేషన్లనే సెట్ చేస్తూ.. బాక్సాఫీస్ వద్ద తన జోరును మరింత పెంచడం ఖాయంగా కనిపిస్తోంది.



# టైటిల్ చూసి హిందీ సినిమా అనుకున్నారా?




రానా దగ్గుబాటి సంస్థ స్పిరిట్ మీడియా సమర్పణలో రిలీజ్ కు సిద్ధమవుతున్న అమీర్ లోగ్ సినిమా ప్రమోషన్లు వేగం పుంజుకున్నాయి. డైరెక్టర్ రమణారెడ్డి సోమ తెరకెక్కించిన ఈ సినిమాలో ఎంసీ హరి, మనోజ్, శశిధర్ ప్రధాన పాత్రల్లో నటించగా, వేధా జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయి యోగి కీలక పాత్రలు పోషించారు. అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై మాధవి రెడ్డి సోమ నిర్మించిన ఈ సినిమా ఆగస్టు 21న థియేటర్లలో విడుదల కానుంది. హైదరాబాద్ బస్తీలో జీవన విధానం, అక్కడి మనుషుల మధ్య ఉండే అనుబంధాలు, ఎమోషన్స్ ను ప్రతిబింబించే కథతో ఈ సినిమా రూపొందిందని చిత్రబృందం తెలిపింది. తాజాగా జరిగిన ఇంటర్వ్యూలో డైరెక్టర్ రమణారెడ్డి సోమ పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ముఖ్యంగా, అమీర్‌లోగ్ లో హైదరాబాద్‌లో సముద్రం ఉందనే అంశం చూపించడంపై స్పందించిన డైరెక్టర్, అది వాస్తవికత కంటే భావోద్వేగానికి సంబంధించిన ప్రతీక అని వివరించారు. ఇతర దేశాల్లో సమస్యలు ఎదురైనప్పుడు ప్రజలు వేర్వేరు మార్గాలు ఎంచుకుంటారని, కానీ భారతీయులలో చాలా మందికి సముద్రం ఒక భావోద్వేగ ఆశ్రయం లాంటిదని, అందుకే ఆ కాన్సెప్ట్‌ను సినిమాలో ఉపయోగించినట్లు చెప్పారు. ఈ సినిమా స్పిరిట్ మీడియా వద్దకు ఎలా వెళ్లిందనే విషయాన్ని కూడా ఆయన వెల్లడించారు. సెకండ్ స్క్రీనింగ్‌కు స్పిరిట్ మీడియా ప్రతినిధులను ఆహ్వానించామని, సినిమా చూసిన తర్వాత వారికి బాగా నచ్చడంతో తమ ఆఫీస్‌కు పిలిచారని, తర్వాత రెగ్యులర్ ప్రాసెస్ లో భాగంగానే రిలీజ్ డీల్ కుదిరిందని చెప్పారు. పెద్ద హీరోలు, భారీ బడ్జెట్ సినిమాల మధ్య కొత్త నటీనటులతో ఆడియన్స్ ను థియేటర్లకు రప్పించడం సవాలేనని అంగీకరించిన డైరెక్టర్, స్పిరిట్ మీడియా నుంచి ప్రమోషనల్ పరంగా మంచి సహకారం అందుతోందని తెలిపారు. అయితే చివరికి కంటెంటే ప్రేక్షకులను థియేటర్లకు తీసుకొస్తుందనే నమ్మకం తమకు ఉందన్నారు. అమీర్ లోగ్ ఒక కామన్ మ్యాన్ సినిమా, హైదరాబాద్ మనుషుల కథ అని ఆయన పేర్కొన్నారు. హీరోయిన్ వేధా జలంధర్ మాట్లాడుతూ, మొదటి రోజు నుంచే ఈ సినిమా తమ సొంత ప్రాజెక్ట్ అన్న అనుభూతి కలిగిందని చెప్పారు. ఆడిషన్‌కు వెళ్లినప్పుడు అక్కడ బాయ్స్ ఆడిషన్ జరుగుతుందని, వారి మధ్యలోనే తాను కూడా ఆడిషన్ ఇచ్చానని, తన ఆడిషన్ డైరెక్టర్ కు నచ్చడంతో ఈ సినిమాలో అవకాశం దక్కిందని తెలిపారు. సినిమాలో హీరోయిన్ పాత్రకు ఉన్న ప్రాధాన్యాన్ని కూడా చిత్రబృందం ప్రత్యేకంగా ప్రస్తావించింది. పోస్టర్లు, టీజర్ చూస్తే ముగ్గురు హీరోల కథలా అనిపించినా, వారందరినీ ప్రభావితం చేసే, కథను ముందుకు నడిపించే పాత్ర హీరోయిన్‌దేనని, ఆమె పాత్ర సినిమాకు ఒక కీలక స్తంభంలా ఉంటుందని చెప్పారు. అమీర్ లోగ్‌ను పూర్తిగా రియల్ లొకేషన్స్‌లో షూట్ చేసినట్టు డైరెక్టర్ వెల్లడించారు. స్థానిక ప్రజల సహకారం వల్ల షూటింగ్ ఎంతో సాఫీగా జరిగిందని, రాత్రి షూటింగ్‌ల సమయంలో ఫ్యాన్లు, ఏసీలు ఆపేయమన్నా ఎలాంటి ఇబ్బంది చెప్పకుండా సహకరించారని తెలిపారు. ఆ ప్రాంత ప్రజల మద్దతు వల్లే సినిమాకు కావాల్సిన సహజత్వం వచ్చిందని అన్నారు. ఇక ఈ సినిమాలో 10 పాటలను ముందుగానే ప్లాన్ చేయలేదని, ఎడిటింగ్ టైమ్ లో కొన్ని ఎమోషనల్ మూమెంట్స్ ను మరింత బలంగా చూపించేందుకు ఎడిటర్, మ్యూజిక్ డైరెక్టర్ తో కలిసి డెసిషన్స్ తీసుకుంటూ చివరకు పాటల సంఖ్య 10కి చేరిందని, అయితే అవి సినిమా ఫ్లోకు ఎక్కడా ఆటంకం కలిగించవని స్పష్టం చేశారు. సినిమాను తెలంగాణ నేపథ్యంలో రూపొందించినప్పటికీ, ప్రమోషన్లలో ఆంధ్రప్రదేశ్‌పై ఎక్కువ దృష్టి పెట్టడంపై కూడా డైరెక్టర్ మాట్లాడారు. ప్రతి ప్రాంతంలో ఇలాంటి గల్లీలు, ఇలాంటి మనుషులు ఉంటారని, అందుకే ఈ కథ రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులతోనూ బలంగా కనెక్ట్ అవుతుందనే విశ్వాసం తమకు ఉందన్నారు. టైటిల్ హిందీ సినిమా తరహాలో ఉందనే అపోహను తొలగించేందుకే ఆంధ్రలో ముందుగా ప్రచారం ప్రారంభించినట్లు తెలిపారు. ముగ్గురు హీరోలకు ఒకే హీరోయిన్ ఉన్న నేపథ్యంలో హీరో ఎవరు? అనే ప్రశ్నకు చిత్రబృందం ఆసక్తికరంగా స్పందించింది. కథను ముందుకు నడిపించేవారే హీరోలు, హీరోయిన్లు అని చెబుతూ, అసలు సమాధానం ఆగస్టు 21న థియేటర్లలో తెలుస్తుందని చెప్పింది. మొత్తంగా చూస్తే, అమీర్ లోగ్ హైదరాబాద్ సంస్కృతి, బస్తీ జీవితం, భావోద్వేగ అనుబంధాలు, స్థానిక భాషా నైజంతో రూపొందిన ఒక ప్రత్యేక ప్రయత్నంగా కనిపిస్తోంది. స్పిరిట్ మీడియా సపోర్ట తో రిలీజ్ కు రెడీ అవుతున్న ఈ సినిమా కంటెంట్ బలంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే నమ్మకాన్ని చిత్రబృందం వ్యక్తం చేసింది.

EDITED, PRINTED AND OWNED BY.KOMMU RAJESH.PRINTED AT:SUNDAY PRINTING PRESS FLAT NO 363B 1ST FLOOR, MADHAVARAM NAGAR COLONY HYDERABAD TELANGANA 500072.PUBLISHED FROM.BUILDING NO 1-17-18-SVN COLONY, GUNTUR ANDHRA PRADESH 522006EDITOR, KOMMU RAJESH RNI TGTEL/26/A4369CELL 9676160442.9494034563.kommuraja@gmail.com